జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 196 విశాఖపట్నం | శుక్రవారం 17 మార్చి 2023 | 8 పేజీలు | వెల : 5.00




## 2023-24 బడ్జెట్..

# రూ.2.79 లక్షల కోట్లు

## విద్య, వైద్యం, సంక్షేమానికి అధిక ప్రాధాన్యం..





అమరావతి : ఏపీ అసెంబ్లీలో గురువారం ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ 2023-24 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపెట్టారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఎన్నడూ లేనంత స్థాయిలో రూ.2.79 లక్షల కోట్లతో ఈ బడ్జెట్ ను బుగ్గన ప్రవేశపెట్టారు. ఇందులో ఎప్పటిలాగే విద్య, వైద్యం, సంక్షేమ రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. ఏపీలో బడ్జెట్ ప్రవేశానికి ముందు ముఖ్యమంత్రి ఆశీస్సులు, అనుమతి తీసుకున్నారు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎస్ ఎస్ రావత్, ఆర్థిక శాఖ కార్యదర్శి సత్యనారాయణ ఉన్నారు.

ఏపీలో వచ్చే ఆర్థిక సంవత్సరానికి వైసీపీ సర్కార్ 2.79 లక్షల కోట్లతో వార్షిక బడ్జెట్ ను ప్రతిపాదించింది. ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అసెంబ్లీలో రూ.2 లక్షల 79 వేల 279 కోట్లతో ఈ బడ్డెట్ ను ప్రవేశపెట్టారు. బడ్జెట్ లో గతంలో మాదిరిగానే పలు కీలక రంగాలకు భారీ కేటాయింపులు చేశారు. ఇందులో విద్య, వైద్య, సంక్షేమ రంగాలకు అత్యధిక ప్రాధాన్యం కల్పించారు. ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న నవరత్నాల పథకాలకు ఇందులో పెద్ద మొత్తంలో కేటాయింపులున్నాయి. గతంతో పోలిస్తే ప్రతీ శాఖకూ కేటాయింపులు పెంచినట్టు స్పష్టమవుతోంది.

బడ్జెట్‌లో కేటాయింపులు గమనిస్తే వైఎస్సార్ పెన్షన్ కానుకకు రూ.21,434.72 కోట్లు, వైఎస్సార్? రైతు భరోసాకు రూ.4,020 కోట్లు, జగనన్న విద్యా దీవెనకు రూ.2,841.64 కోట్లు, జగనన్న వసతి దీవెనకు రూ.2,200 కోట్లు, వైఎస్సార్-పీఎం బీమా యోజనకు రూ.1600 కోట్లు, డ్వాక్రా సంఘాలకు వడ్డీలేని రుణాల కోసం రూ.1,000 కోట్లు, రైతులకు వడ్డీలేని రుణాలు రూ.500 కోట్లు కేటాయించారు. వైఎస్సార్? కాపు నేస్తానికి రూ.550 కోట్లు ఇచ్చారు. జగనన్న చేదోడు రూ.350 కోట్లు కేటాయించారు. వైఎస్సార్ వాహనమిత్ర రూ.275 కోట్లు, వైఎస్సార్ నేతన్న నేస్తం రూ.200 కోట్లు, వైఎస్సార్ మత్స్యకార భరోసా రూ.125 కోట్లు, మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీ రూ.50 కోట్లు, రైతు కుటుంబాల పరిహారం కోసం రూ.20 కోట్లు, లా నేస్తం రూ.17 కోట్లు, జగనన్న తోడు రూ.35 కోట్లు, ఈబీసీ నేస్తం రూ.610 కోట్లు, వైఎస్సార్? కల్యాణమస్తు రూ.200 కోట్లు, వైఎస్సార్ ఆసరా రూ.6700 కోట్లు, వైఎస్సార్? చేయూత రూ.5000 కోట్లు, అమ్మ ఒడి రూ.6500 కోట్లు కేటాయించారు. ఈ లెక్కన మొత్తంగా ప్రత్యక్ష నగదు బదిలీ పథకాలకు రూ.54,228.36 కోట్లు కేటాయించినట్టు స్పష్టమవుతోంది.

# నాలుగో రోజూ సభల్లో గందరగోళం..

## 2 గంటల వరకు వాయిదా



న్యూఢిల్లీ : అదానీ కుంభకోణంపై గురువారం కూడా పార్లమెంటులో గందరగోళం నెలకొంది. దీంతో ఉభయసభలను మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా వేశారు. ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభం కాగానే.. ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకువెళ్లి ఆందోళనలు చేపట్టారు. సభ ఆర్డర్‌లోకి వస్తే, అవకాశం కల్పిస్తానని ఓం బిర్లా అన్నారు. అధికార, ప్రతిపక్ష సభ్యులను కూర్చోవాలని ఆయన కోరారు. కానీ ప్రతిపక్ష సభ్యులు అదానీ కుంభకోణంపై చర్చ జరపాలని డిమాండ్ చేశారు. దీంతో సభను రెండు గంటల వరకు వాయిదా వేశారు. అదానీ కుంభకోణంపై జెపిసి వేసి విచారణ చేపట్టాలని, సభలో చర్చ జరపాలంటూ ప్రతిపక్ష సభ్యులు వాయిదా తీర్మానాలను ఇచ్చాయి.రాజ్యసభలోనూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకువెళ్లి నినాదాలు చేశారు. రూల్ 267 కింద బిజినెస్‌ను సస్పెండ్ చేసి అదానీ జేపీసీ అంశంపై చర్చ చేపట్టాలని కాంగ్రెస్ ఎంపి రంజీత్ రంజన్ తెలిపారు. కార్పొరేట్ ఫ్రాడ్, పొలిటికల్ కరప్షన్, స్టాక్ మార్కెట్ మానిప్యులేషన్, ఫైనాన్షియల్ మిస్మేనేజ్మెంట్ అంశాలపై అదానీని విచారించాలని రంజన్ తన నోటీసులో కోరారు. దేశంలో భావ స్వేచ్ఛ లేకుండా పోయిందని, ఈ అంశంపై చర్చించాలని డాక్టర్ సయ్యిద్ నసీర్ హుసేన్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ క్షమాపణలు చెప్పాలంటూ కేంద్ర న్యాయ మంత్రి కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. దేశాన్ని కించపరిచారని ఆరోపించారు. ఈ గందరగోళం మధ్య రాజ్యసభ కూడా మధ్యాహ్నానికి వాయిదా పడింది.

## భారత్‌కు వ్యతిరేకంగా ప్రసంగించలేదు : రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : తాను దేశానికి వ్యతిరేకంగా ఎలాంటి ప్రసంగం చేయలేదని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ గురువారం స్పష్టం చేశారు. పార్లమెంటుకు హాజరయ్యే మార్గంలో ఆయన మీడియాతో మాట్లాడారు. విదేశాల్లో భారత ప్రతిష్టను దెబ్బతీసేలా రాహుల్ వ్యాఖ్యానించారని, ఆయన క్షమాపణలు చెప్పాలంటూ ఉభయసభల్లోనూ కిరణ్ రిజిజు, పీయూష్‌గోయల్ సహా పలువురు కేంద్ర మంత్రులు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. బిజెపి ఆరోపణలను రాహుల్ గాంధీ ఖండించారు. తాను దేశానికి వ్యతిరేకంగా ఎక్కడ ఎలాంటి ప్రసంగం చేయలేదని అన్నారు. ఒకవేళ తనను అనుమతిస్తే సభలో మాట్లాడతానని, అవకాశం ఇవ్వకపోతే పార్లమెంట్ బయట మాట్లాడతానని రాహుల్ పేర్కొన్నారు.


## వైసిపి ఎంపి మాగుంటకు

# ఈడీ పిలుపు ..



న్యూఢిల్లీ : లిక్కర్ స్కామ్ కేసులో ఈ నెల 18 వ తేదిన విచారణకు రావలసిందిగా వైసిపి ఎంపి మాగుంట శ్రీనివాసరెడ్డికి ఈడీ నేడు నోటీసులు జారీ చేసింది.. విచారణకు స్వయంగా హాజరుకావలసిందిగా పేర్కొంది..కాగా,ఈ కేసులో ఇప్పటికే మాగుంట కుమారుడు రాఘవ ను అరెస్ట్ చేశారు.. తాజాగా శ్రీనివాసరెడ్డిని కూడా ఈడీ నోటీసులు జారీ చేయడం సంచలనం కలిగించింది.. ఇది ఇలా ఉంటే ఈ కేసులో నిందితుడు రామచంద్ర పిళ్ళై కస్టడీ నేటితో ముగియడంతో కోర్టులో హాజరుపరిచారు.. ఆయన కస్టడీని మరో అయిదు రోజులు పొడిగించాల్సింగా ఈడీ తరుపు న్యాయవాదులు కోరారు.. నేటి విచారణకు కవిత హాజరు కాకపోవడం, ఆమెతో కలసి పిళ్లైని విచారించాల్సి ఉందని కోర్టు దృష్టికి తెచ్చారు..దీంతో మరో అయిదు రోజులు కస్టడీ పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది కోర్టు.. ఇదే సందర్భంగా కవిత ఈ కేసులో అనుమానితురాలని కోర్టుకు విన్నవించింది ఈడి.

## ఆర్మీ హెలికాప్టర్ కూలిన ఘటనలో ఇద్దరు పైలట్లు మృతి



న్యూఢిల్లీ: భారత సైన్యానికి చెందిన హెలికాప్టర్ చీతా అరుణాచల్ ప్రదేశ్‌లోని బొమ్డిలలో కూలిపోయిన ఘటనలో ఇద్దరు పైలట్లు చనిపోయారు. వీరిని లెఫ్టినెంట్ కల్నల్ వీవీబీ రెడ్డి, మేజర్ జయంత్‌గా గుర్తించారు. విధి నిర్వహణలో భాగంగా వెళ్లిన ఈ హెలికాప్టర్ గురువారం ఉదయం 9.15 గంటలకు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌తో సంబంధాలను కోల్పోయింది. బొమ్డిలకు పశ్చిమ దిశలో ఉన్న మండల సమీపంలో ఈ దుర్ఘటన జరిగింది. గువాహటి రక్షణ రంగ ప్రజా సంబంధాల అధికారి లెఫ్టినెంట్ కల్నల్ మహేంద్ర రావత్ ఈ వివరాలను ఓ ప్రకటనలో తెలిపారు. ఈ హెలికాప్టర్ సెంగె నుంచి మిస్సమరి వెళ్తుండగా కుప్పకూలింది. రంగంలోకి దిగిన గాలింపు బృందాలకు బంగ్లాజాప్ గ్రామ సమీపంలో హెలికాప్టర్ శకలాలు దొరికాయి. ఘటనపై విచారణకు ఆదేశించారు.

# 3 రోజులపాటు ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు..



ఏపీకి రెయిన్ అలెర్ట్ వచ్చేసింది అండి. ఒక ఉపరితల ఆవర్తనం బంగ్లాదేశ్, పొరుగు ప్రాంతాల నుండి ఉత్తర కోస్తా ఆంధ్ర ప్రదేశ్ వరకు పశ్చిమ బెంగాల్, ఒడిశా మీద సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఉంది. ఉత్తర అంతర్గత తమిళనాడు నుండి కొంకణ్ వరకు ఉన్న ద్రోణి ఇప్పుడు దక్షిణ తమిళనాడు నుండి ఉత్తర కొంకణ్ వరకు తీరప్రాంతం, అంతర్గత కర్ణాటక, గోవా మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ.ఎత్తు వరకు విస్తరించి వుంది.

రాబోవు మూడు రోజులకు వాతావరణ సూచనలు :-

ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం :

గురువారం, శుక్రవారం :- తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుముల తో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవంచే అవకాశంఉంది. ఈదురు గాలులు (గంటకు 40-50 కి మీ వేగం తో)వీచే అవకాశం ఉంది.

శనివారం :- తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు చాల చోట్ల కురిసే అవకాశం ఉంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది.ఉరుముల తో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవంచే అవకాశంఉంది. ఈదురు గాలులు (గంటకు 30 -40 కి మీ వేగం తో) వీచే అవకాశం ఉంది.

దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ :-

శుక్రవారం :- తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు చాల చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుముల తో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవంచే అవకాశంఉంది. ఈదురు గాలులు (గంటకు 40-50 కి మీ వేగం తో)వీచే అవకాశం ఉంది.



# గ్యాస్ వినియోగదారులకు చెక్కింగ్ పేరట కంపెనీలు యువకులతో హల్ చల్

## చెక్కింగ్ చేయకపోతే గ్యాస్ కనక్షన్ పోతుందని మాయ మాటాలు

## గ్యాసు రెట్లు పేరిగి ఇబ్బందులు పడుతున్న ప్రజల నుండి డబ్బులు వసూలు

## సామాన్యుడిపై గ్యాస్ డెలివరి పేరిట అదనంగా డబ్బులు వస్తుళ్లు

గుడివాడ : గత 5ఏళ్ళ నుండి గ్యాస్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం షాక్‌ల మీద షాకులు ఇస్తు గతంలో గ్యాసు బండను బుక్కు చేసుకుంటే రూ.430 ఉండేంది. నేడు సుమారు రూ.1150 పేరిగింది. ఇలా ప్రజలపై పెనుభారం మోపుతున్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వుత గ్యాసుపై ఉన్న సబ్సిడిని పూర్తిస్థాయిలో ఎత్తి చేసేందుకు కేంద్ర సర్కార్ పావులు కదిపింది. ప్రజలు గతంలో కట్టే పుల్లాలతో వంటలు చేశావారు. వాటి నుండి ప్రజలను ప్రభుత్వలే ప్రతి కార్డు దారుడికి గ్యాసు ఉండాలి అందుకు సబ్సిడిల పేరిట గ్యాసుకు అలవాటు చేశారు. అంతే కాకండా గ్యాసు వినియోగం వల్ల వంటలు చేసే పాత్రలకు ఎంటు వంటి మక్కిలు పట్టదని గ్యాసు వాడకానికి అలవాటు చేయడం, పూర్తిస్థాయిలో పూల్లలపై వంటలు మానివేసేలా చేశారు. నేడు గ్యాసు లేని కుటుంబాలు మచ్చుకు నూటికి 2కుటుంబాలు ఉంటాయి. ఇలా ప్రజలను గ్యాసు అలవాటు చేసిన ప్రభుత్వలు అన్ని విధలుగా రెట్లు పెంచి సామాన్యుడిపై పెను భారలు మోపుతునాయి. నేడు కొత్తగా బైపాసు రోడ్డులోని పంచావటి కాలనీ సమీపంలోని అయప్పా గ్యాసు కంపెనీలకు చెందిన వారి మంటు ప్రతి గృహంలోకి వెళ్ళి తనిఖీ పేరిట రూ.250 వసూలు చేస్తున్నారు. మా దగ్గర డబ్బులు లేవు అని వినియోగదారులు చేపితే అలా కుదరదు, మీ గ్యాసు కనక్షన్ పోతుందని చెప్పి ప్రజల నుండి ముక్కుపిండి మీరి డబ్బులు వసూలు చేసస్తున్నారు. అసలే వినియోగదారుడు గ్యాసు రేట్లు పేరిగి ఇబ్బందులు పడుతుంటే మళ్ళి ఈ దొపిడి ఏమటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్యాస్ డెలివరి పేరుతో ఒక్కోక దగ్గరు రూ.30నుండి రూ.50రూపాయిలు వసూలు చేసస్తున్నారు. అంతే కాకుండా కొంత మంది యువకులు గుర్తుంపు కార్డు లేకుండా డబ్బులు వసూలు చేయడం చూస్తుంటే వీరు కంపెనీకి చెందిన సభ్యుల లేక దొంగతనాలు చేసేవారు అర్థకావడం లేదని వినియోగదారులు వాపోతున్నారు. వీటిపై తాహశీల్థార్‌ను, కంపెనీకి చెందిన సభ్యులను విశాలాంధ్ర పశ్నించగా ఇలా గ్యాసు చెక్కు చేసుకోవడం వల్ల వినియోగదారులకు మంచిదని, అయితే ఖచ్చితంగా చెక్కు చేసుకోవలసిన అవసరం లేదన్నారు. రూ.250లు కాదని, రూ230లు మాత్రమే, అందులో ప్రమాద భీమ వర్తింపు, రిపేరు, రేగులేటర్ మర్పాడి, గ్యాసు పైపు ఎరుపు రంగులో ఉన్న పైపు వాడితే ప్రమాదం జరగదని, వీటిని చెప్పిన తరువాత వినియోగదారులు ఇష్ట మైతేనే తనీఖీ చెపించుకోవచ్చున్నారు. ఇది తప్పని సరి మాత్రం కాదన్నారు. అయితే 5 కిలో మీటర్ల లోపు ఉన్న వినియోగదారులు గ్యాసు డెలివరి చేసేవారికి డబ్బులు చెల్లించవలసిన అవసరం లేదన్నారు. ఏది ఏమైనప్పటికి ఇప్పటకే గ్యాసు రేటు పేరిగి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కంపెనీ చెక్కింగ్ అని డబ్బులు వసులు చేయడం ఎమిటని గ్యాసు వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు.

# అస్సోంలో టెన్త్ పేపర్ లీక్

డిస్ పూర్, మార్చి 16, :అసోంలో పదో తరగతి ఎగ్జామ్ పేపర్ లీక్ అవడం సంచలనం సృష్టించింది. ఊఖాఒఅ జనరల్ సైన్స్ క్వశ్చన్ పేపర్ లీక్ అయింది. రూ.3 వేలకు ఈ పేపర్‌ను విక్రయించినట్టు ప్రాథమికంగా తెలుస్తోంది. వాట్సాప్ ద్వారా ఈ పేపర్‌ను అందరికీ పంపినట్టు డీజీపీ జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్ వెల్లడించారు. ఈ ఘటనపై స్పందించిన ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ...ఇది కచ్చితంగా ప్రభుత్వ వైఫల్యమే అని అన్నారు. ఈ లీక్ వెనక ఉన్న అసలు సూత్రధారిని గుర్తించామని చెప్పిన ఆయన...మొత్తం ముగ్గురు ఉపాధ్యాయులు కుమ్మక్కై ఈ నేరానికి పాల్పడినట్టు వివరించారు. “జనరల్ సైన్స్ ఎగ్జామ్ పేపర్‌ను ఒక్కో రేటుకి అమ్మేసినట్టు మా ప్రాథమిక విచారణలో తేలింది. రూ.100-రూ.3000 వరకూ విక్రయించారు. కొందరికి రూ.100కే అమ్మేశారు. ఇంకొందరికి రూ.200-300 వరకూ విక్రయించారు. ఒకరికైతే రూ.3 వేలకు ఇచ్చేశారు. ఇదంతా వాట్సాప్‌లోనే జరిగింది. ఇదంతా అసలు ఎక్కడ నుంచి మొదలైంది అనేది పరిశీలిస్తున్నాం. విచారణలో పురోగతి సాధించాం. త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తాం.”

- జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్, డీజీపీ

ఆదివారం రాత్రి ఈ పేపర్ లీక్ అయింది. సీఐడీ ఈ కేసు విచారణ కొనసాగిస్తోంది. ఇప్పటి వరకూ 25 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో కొందరు విద్యార్థులు కూడా ఉన్నారు. ఇందులో ప్రధాన నిందితుడిని పట్టుకునేంత వరకూ విచారణ వేగవంతంగా కొనసాగుతుందని పోలీసులు స్పష్టం చేశారు. వెంటనే పరీక్షను రద్దు చేసిన ప్రభుత్వం మార్చి 30న నిర్వహిస్తామని వెల్లడించింది.

## విశాఖ వేదికగా రెండో రోజు యూత్ కాంగ్రెస్ శిక్షణా తరగతులు

విశాఖపట్నం: విశాఖ వేదికగా ఏపీ యూత్ కాంగ్రెస్ ఆద్వర్యంలో కార్య కర్తలకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగ తులు రెండో రోజు కొనసాగాయి. పిసీసీ రుద్రరాజుతో పాటు రాష్ట్ర,జిల్లా స్ధాయి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గో న్నారు. ఈ సందర్భంగా యూవతకు దిశానిర్దేశం చేసిన పార్టీ నేతలు ... భవి ష్యత్ లో పార్టీని మరింత బలోపేతం చేసేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తల వ్యక్తం చేసిన పలు ప్రశ్నల కు సమాధానం ఇస్తూ వారిలో చైత న్యాన్ని నింపే ప్రయత్నం చేశారు. అనం తరం ఈ రెండు రోజుల పాటు శిక్షణా తరగతుల కార్యక్రమంలో పాల్గోన్న కార్యకర్తలకు దృవీకరణ పత్రాలను పిసీసీ రుద్రరాజు అందించారు. అంతకు ముందు ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలను సైతం అర్పించిన అమర జీవి పొట్టిశ్రీరాములు చిత్రపతానికి పిసీసీ , పార్టీ నేతలు ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పిసీసీ అధికార ప్రతినిది వజ్జిపర్తి శ్రీనివాస్, నగర అధ్యక్షులు గొంపా గోవింద్ ,పార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## వైకాపా శ్రేణుల సంబరాలు

పాలకొల్లు:శ్చిమగోదావరి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కవురు శ్రీనివాస్ 481 మొదటి ప్రాధాన్యత ఓట్ల ఆధిత్యంతో ఘన విజయం సాధించడం తో పాలకొల్లు గాంధీ బొమ్మల సెంటర్లో వైసీపీ శ్రేణులు బాణాసంచా కాల్పులతో సంబరాలు చేసుకున్నారు జై జగన్, జై జై జగన్, కవురు శ్రీనివాస్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఒక సామాన్య కార్యకర్త ను అత్యున్నతమైన నాయకునిగా చేయటం ఒక జగన్మోహన్ రెడ్డి వల్లే సాధ్యమవుతుందని ఆ రీతిలోనే కవురు శ్రీనివాసు అన్నను ఎమ్మెల్సీగా నిలబెట్టి విజయం సాధించడంతో పాటు మంత్రిగా కూడా అవకాశం ఇస్తారని ఆశిస్తున్నామని వైసీపీ శ్రేణులు అన్నారు.

## ఐపీఎల్‌కు ముందు ఆర్సీబీకి బిగ్ షాక్!

బెంగళూరు: సీజన్ల మీద సీజన్లు గడిచిపోతున్నా ట్రోఫీ కలగానే మారిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కు ఈ సీజన్‌కు ముందే భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు ఆటగాడు, ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ విల్ జాక్స్ జట్టుకు దూరమయ్యాడు. కండరాల గాయంతో బాధపడుతున్న జాక్స్ ఐపీఎల్‌కు పూర్తిగా దూరమైనట్టు తెలుస్తోంది. దీంతో అతడి స్థానాన్ని న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ మైఖేల్ బ్రాస్‌వెల్‌తో భర్తీ చేయాలని యోచిస్తున్నట్టు సమాచారం. ఈ మేరకు చర్చలు జరుపుతున్నట్టు కూడా తెలుస్తోంది. జాక్స్‌ను ఆర్సీబీ రూ. 3.2 కోట్లతో వేలంలో కొనుగోలు చేసింది. ఫలితంగా మిడిలార్డర్‌ను బలోపేతం చేసుకుంది. అయితే, బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో వన్డేలో కండర గాయంతో సిరీస్‌కు దూరమయ్యాడు. గాయం తీవ్రత ఎక్కువ ఉన్నట్టు పరీక్షల్లో తేలడంతో ఐపీఎల్ నుంచి కూడా తప్పకున్నాడు. ఇటీవల లీగుల్లో అదరగొట్టిన జాక్ ఆర్సీబీకి మంచి బలమవుతాడని అందరూ భావించారు. అయితే, ఇప్పుడు గాయం కారణంగా ఐపీఎల్‌కు దూరం కావడం ఆర్సీబీకి పెద్ద దెబ్బే. కాగా, కోటి రూపాయల కనీస ధరతో వేలంలో పాల్గొన్నప్పటికీ బ్రాస్‌వెల్‌ను కొనుగోలు చేసేందుకు ఎవరూ ముందుకు రాలేదు. ఇప్పుడు ఆర్సీబీతో చర్చలు ఫలిస్తే ఐపీఎల్ కోసం వచ్చేస్తాడు

## ఎన్టీఆర్ జిల్లా పార్టీ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి ఘనంగా వేడుక. కొండపల్లి బుజ్జి



ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ అమరజీవి పొట్టి శ్రీరాములు గారి జయంతి సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్రకార్యలయం నందు జయంతి వేడుకలు నిర్వహించి అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు, అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పల్లపోతు మురళి కృష్ణ.. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు ..ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ పారిశ్రామికవేత తుకారాం , 39వ డివిజన్ కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర, VMC స్టాండింగ్ కమిటీ మెంబర్, 40 వ డివిజన్ కార్పొరేటర్ యరద్ల ఆంజనేయ రెడ్డి , 41 వ డివిజన్ కార్పొరేటర్ ఇర్ఫాన్ , 43వ డివిజన్ కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి వాణిజ్య విభాగం జోనల్ ఇంచార్జ్ నాళంనాగేశ్వరరావు , జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు తనబుద్ధి శేఖర్ రెడ్డి , జిల్లా గ్రీవియన్స్ సెల్ అధ్యక్షులు కేసరి కృష్ణ రెడ్డి , జిల్లా కల్చరల్ విభాగం అధ్యక్షులు ముద్దు లక్ష్మి , జిల్లా SC విభాగం అధ్యక్షులు పొలిమెట్ల శరత్ , పోతిరెడ్డి సుబ్బా రెడ్డి , దింటకుర్తి రాఘవ , కేసరి సుబ్బారెడ్డి (చిన్నోడు), క్వాలిటీ ఖాదర్ , మల్లెల శ్రీనివాస రెడ్డి, మెట్టు వెంకట్ రెడ్డి, సల్మా సుల్తానా. క్లస్టర్ అతిక్ , విజయవాడ పశ్చిమ సోషల్ మీడియా ఇంచార్జ్ నడికట్టు రమణ రెడ్డి , కోట గురునాధం, దొడ్డ రాజశేఖర్ రెడ్డి . రమణయ్య , కసిరెడ్డి రోశిరెడ్డి , కళ్ళం కృష్ణ రెడ్డి, రుద్రా శంకర్. తదితరులు పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాల నేతన్నల సమస్యలపై ప్రముఖులు కలిసిన చేనేత ఐక్యత కమిటీ..







ఎన్టీఆర్ జిల్లా విజయవాడ జాతీయ చేనేత ఐక్యవేదిక నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేనేత సమస్యలనుపరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జౌళి శాఖామాత్యులు గుడివాడ అమర్నాథ్ కి,పార్లమెంట్ సభ్యులు సంజీవ్, కుమార్ శాసనమండలిసభ్యులు పోతుల సునీత కి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బడిగించలవిజయలక్ష్మిని .కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రతి నియోజకవర్గంలో చేనేత కార్మికులు నేసిన వస్త్రాలను విక్రయించడానికి నేతన్నలకు ప్రత్యేక దుకాణ సదుపాయాలను ((నేత బజార్ )) ఏర్పాటు చేయవలసిందిగా , నేతన్నలకు పెన్షన్ వయసు 50 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాలకు తగ్గించాలని కోరినారు రాష్ట్రంలో ఆత్మహత్య చేసుకున్న నేతన్నలకు 7 లక్షల రూపాయలు ఉచిత బీమా సౌకర్యం కల్పించాలని కోరినారు,ఈ కార్యక్రమంలో ప్రముఖ చేనేత నాయకులు బడిగించల చంద్రమౌళి జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సుంకర చిన్న రెడ్డి బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిబ్బాల వెంకటరమణ రాష్ట్ర ఉప కార్యదర్శి ఉద్దంటి సురేష్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పిచ్చుక సోమరాజు , రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లాడ సూర్య భాస్కర్ మరియు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు. వానపల్లి సీతా దేవి పద్మశాలి నాయకులు కోలంటి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వ్లైసాయి అవనిష్ 10వ వర్ధంతి రోజున సేవా కార్యక్రమాలు: వెల్లంపల్లి అశ్వీత





ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం గుణదల లో గల విజయమేరీ అంధ బాలల పాఠశాల నందు మాజీ మంత్రి పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు తనయుడు వెలంపల్లి సాయి అవనిష్ 10వ వర్ధంతి సందర్భంగా వెలంపల్లి ఫౌండేషన్ అధ్వర్యంలో గురువారం నాడు అంధ బాలలకు భోజనం పెట్టారు వారికి దుప్పటి,సబ్బులు,పుస్తకాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వెలంపల్లి ఫౌండేషన్ చెర్మేన్ సాయి అశ్వీత మాట్లాడుతూ తమ్ముడు అవనిష్ వర్ధంతి సందర్భంగా సేవ కార్యక్రమం చేయడంజరిగిందన్నారు. ఇక్కడ వున్న అంధ పిల్లలకు వారు నిత్యావసరాలను వాడుకునే సామగ్రి మరియు ఈ పుట భోజనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తమ్ముడు పై లోకాలకు వెళ్లి 10 ఏళ్ళు అయిందన్నారు. తమ్ముడు ఆత్మకి శాంతి చేకూరాలని కోరుతునన్నారు. తమ్ముడు పేరు మీద ఈ సేవ కార్యక్రమం చేయడం చాలా సంతృప్తిగా ఉందన్నారు. తమ్ముడు నానామ్మ తాతయ్య పేరు మీద ఫౌండేషన్ పెట్టీ పేదలకు అనేక రకాల సేవలు చేస్తున్నామన్నారు. ఈ ఫౌండేషన్ ద్వారా నాన్న శ్రీనివాసరావు లక్ష్య సాధన కోసం కృషి చేస్తాం అని తెలిపారు. ఫౌండేషన్ ద్వారా ప్రజలకు సేవ చేసేందుకు కృషి చేస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభులు వెలంపల్లి రాఘవ నర్సింహరావు, వెలంపల్లి శ్రాకివి,కొనకళ్ళ విద్యాధర రావు,కొండపల్లిబుజ్జి,నాయకులు బచ్చు రమేష్,చిచా, పోలిమెట్ల శరత్ తదితరులు పాల్గొన్నారు.

# హుండీ లెక్కింపునకు జీవో తో వచ్చిన అధికారులు

### ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ రెడ్డియ్య రాజీనామా అస్త్రం తీవ్ర ఉత్కంఠ మధ్య హుండీ లెక్కింపు వాయిదా



గోకవరం ప్రజా పాలన మార్చ్ 16: 25 వ తేదీన తంటి కొండ దేవస్థానం లో అవకతవల ఆరోపణలపై దర్యాప్తు జరిపి దోషులపై చర్యలు తీసుకుని అప్పుడు హుండీలు ఇవ్వండి అంటూ హుండీలు లెక్కింపు వచ్చిన అధికారులను అడ్డుకున్నారు. గోకవరం మండలం తంటి కొండ వెంకటగిరి కొండపై కలియుగ దైవంగా అవతరించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ బదిరెడ్డి రాంబాబు (రెడ్డియ్య) దేవాదాయ శాఖకుచెందిన అధికారులను కోరారు. గురువారం తంటి కొండ దేవస్థానం హుండిలను లెక్కించ డానికి వచ్చిన అధికారులకు, ఆలయ కమిటీ చైర్మన్ అడ్డు కున్ని తన నిరసనను తెలిపారు. గతంలో దేవస్థానం హుండీ ల వ్యవహారంలో అవకతవకలు జరిగినట్లు ఈ విషయంపై సంబంధిత కార్యనిర్వహణాధికాణి సక్రమంగా స్పందించ లేదంటూ అటువంటి పరిస్థితుల్లో ఆ వ్యవహారం తేలకుండా హుండీలు లెక్కించుకుని వెళ్ళిపోతే బాధ్యత ఎవరు వహిస్తారంటూ అధికారులను నిలదీశారు. ఉదయం 10 గంటల నుండి దేవస్థానం దేవాదాయ ధర్మాదాయ శాఖ కాకినాడ అసిస్టెంట్ కమిషనర్ పూలి సత్య నారాయణ ఆధ్వర్యంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఉండి లెక్కింపు కోసం చేసిన ఏర్పాట్లను కమిటీ చైర్మన్ సహకరించక పోవడంతో , దేవాదా పడింది ధర్మాదాయ శాఖ కాకినాడ ఏసి పూలి సత్యనారాయణ చైర్మన్ , ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ లు తో చర్చలు ప్రారంభించారు. బాధ్యులపై చర్యలు తీసుకునే అంతవరకు హుండీలు లెక్కించడానికి కుదరదని చైర్మన్ పట్టు పట్టడంతో గోకవరం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి రమేష్, వరసాల ప్రసాద్ లు మధ్యవర్తిత్వంగా ఆలయ అధికారులు, తంటి కొండ దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆర్ వి చందన, ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ బదిరెడ్డి రాంబాబు కార్యవర్గ సభ్యులతో చర్చలు జరిపారు. ఆలయంలో జరుగుతున్న పలు విషయాలపై సమగ్ర విచారణ జరిపే అంతవరకు హుండీలు లెక్కించకూడదని పట్టు పట్టడంతో విచారణ జరిపి తదుపరి చర్యలు తీసు కోవాలని పట్టు పట్టడంతో చేసేది లేక ఉండి లెక్కింపు తాత్కాలికంగా వాయిదా వేసినట్లు ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బదిరెడ్డి రాంబాబు తెలిపారు. దేవస్థాన తనిఖీ దారు జి ఎస్ వి ప్రసాద్, విఘెస్వర స్వామి టెంపుల్ రాజమహేంద్రవరం కార్యనిర్వహణాధికారి కె నాగ సురేష్, తంటి కొండ దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఆర్ వి చందన, నార్త్ జోన్ డిఎస్పి కదలి వెంకటేశ్వరరావు, గోకవరం ఎస్ ఐ శివ నాగ బాబు తన సిబ్బందితో భద్రత ఏర్పాట్లు చేశారు. గ్రామ వి అర్ ఓ లస్సీ రెడ్డి, గ్రామ మహిళ పోలీస్ అన్న పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## చెప్పుల్లో బంగారం...

బెంగళూరు, మార్చి 16, :రద్దీగా ఉండే విమానాశ్రయంలో ఓ వ్యక్తి స్లిప్పర్ చెప్పులతో కనిపించాడు. అయితే, అధికారులు తనను గుర్తించరేమోననుకున్నాడు.. కానీ.. కొంచెం తేడాగా కనిపించడంతో అధికారులు అతన్ని ఆపి చెక్ చేశారు. అంతా బాగానే ఉంది.. కానీ.. ఇంకెదో తేడా కొడుతుందని అధికారులకు అనుమానం వచ్చింది. చివరగా.. ఆ వ్యక్తి వేసుకున్న చెప్పులను తనిఖీ చేశారు అధికారులు.. అప్పుడే సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. ఆ వ్యక్తి మామూలోడు కాదు.. పెద్ద స్మగ్లర్.. అని.. చెప్పుల్లో బంగారం స్మగ్లింగ్ చేస్తున్న వ్యక్తి.. ఎయిర్‌పోర్టు అధికారులు బుధవారం పట్టుకున్నారు. ఈ షాకింగ్ ఘటన కర్ణాటకలోని బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటుచేసుకుంది. బెంగళూరు విమానాశ్రయంలో ఓ ప్రయాణికుడి నుంచి 69.40 లక్షల విలువైన బంగారం బిస్కెట్లను స్వాధీనం చేసుకున్నట్లు కస్టమ్స్ అధికారులు వెల్లడించారు. బుధవారం బ్యాంకాక్ నుంచి బెంగళూరుకి వచ్చిన ప్రయాణికుడిని.. కస్టమ్స్ అధికారులు ఆపి తనిఖీలు చేశారు. ఈ క్రమంలో అతడిని ప్రశ్నించగా.. సరైన జవాబు చెప్పలేదు.. పైగా తాను చికిత్స కోసం వచ్చినట్లు అధికారులకు ఏదేదో పొంతనలేని సమాధానం చెప్పాడు. దీంతో అధికారులు దానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను చూపించమని అడిగారు. అతను చూపకపోవడంతో అనుమానం వచ్చి క్షణ్ణంగా పరిశీలించారు. ఈ క్రమంలో అతను ధరించిన చెప్పుల్లో బంగారు బిస్కెట్లు ఉన్నట్లు అధికారులు కొనుగొని స్వాధీనం చేసుకున్నారు. 1.2 కిలోల 24 క్యారెట్ల బంగారంను ప్రయాణికుడినుంచి స్వాధీనం చేసుకున్నామని.. దీని విలువ అంతర్జాతీయ మార్కెట్లో దాదాపు 70 లక్షలు ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

## ఏప్రిల్ 6న తిరుమలలో తుంబురుతీర్థ ముక్కోటి

తిరుమల, మార్చి 16:తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయానికి ఏడున్నర మైళ్ల దూరంలో వెలసివున్న శ్రీ తుంబురు తీర్థ ముక్కోటి ఉత్సవం ఏప్రిల్ 6న జరుగనుంది. పురాణప్రాశస్త్యం ప్రకారం తిరుమలలోని శేషగిరులలో 3 కోట్ల 50 లక్షల పుణ్యతీర్థాలు ఉన్నాయని ప్రతీతి. ఈ తీర్థాలలో ధర్మ, జ్ఞాన, భక్తి, వైరాగ్య, ముక్తిప్రదాలు కలిగించేవి 7 తీర్థాలు. అవి స్వామివారి పుష్కరిణి, కుమారధార, తుంబురు, రామకృష్ణ, ఆకాశగంగ, పాపవినాశనం మరియు పాండవ తీర్థాలు. ఈ తీర్థాలలో ఆయా పుణ్యఘడియల్లో స్నానమాచరిస్తే సర్వపాపాలు తొలగి ముక్తి సమకూరుతుందని పురాణ వైశిష్ట్యం. ఫాల్గుణ మాసంలో ఉత్తరఫల్గుణీ నక్షత్రంతో కూడిన పౌర్ణమినాడు తుంబురు తీర్థ ముక్కోటి నిర్వహించడం ఆనవాయితీ. ఈ పర్వదినాన తీర్థస్నానమాచరించి, దానధర్మాలు చేసి స్వామివారిని భక్తులు దర్శించుకుంటారు. ప్రకృతి సౌందర్యాల నడుమ నిర్వహించే తుంబురు తీర్థ ముక్కోటిని దర్శించి, స్నానమాచరించడం ఒక ప్రత్యేక అనుభూతిగా భావిస్తారు. ఈ ముక్కోటిలో టిటిడి అధికారులు, అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటారు.

## పేదవారికి సహాయం చేయడంలో ఆయనకు ఆయనే సాటి



చీరాల ప్రజాపాలన ప్రతినిధి : పేదవారికి సహాయం చేయడంలో ఆయనకు ఆయనే సాటి అన్నంతగా ఉంటుంది. వృత్తేమో డాక్టర్ సేవలు అనంతం రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గా సేవలు , క్రీడాభిమానిగా క్రీడాకారులకు ప్రోత్సహం వీటన్నింటిలో తనకు తానే సాటి అన్నంతగా ఉంటుంది మన బాపట్ల జిల్లా చీరాల ప్రేమ నర్సింగ్ హెూమ్ అధినేత డాక్టర్ ఐ. బాబురావు వ్యవహారశైలి. చీరాల వైకుంటపురంకు చెందిన మద్దిబోయిన సుబ్రమణ్యం కిడ్నీ వ్యాధి సమస్యతో బాధపడుతున్నాడు. వారియొక్క ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగానే ఉంటున్నదని తెలుసుకున్న డాక్టర్ ఐ. బాబురావు తను ప్రెసిడెంట్ అయిన రోటరీ క్లబ్ తరుపున సుబ్రమణ్యం తల్లిగారైన మద్దిబోయిన లక్ష్మీ కి తన కుమారుని వైద్య ఖర్చుల నిమిత్తం ఏడు వేల రూపాయలు (7000 / – ) అందించారు. ఈ కార్యక్రమంలో చీరాల రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## సంజయ్ గాంధీ కాలనీ నందు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు కోనా రఘుపతి



బాపట్ల జిల్లా ప్రజా పాలన మార్చి 16: బాపట్ల టౌన్ శీలంవారిపాలెం సచివాలయం పరిధి లోని సూర్యలంక రోడ్డు గల 22వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ నందు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్ర రాష్ట్ర మాజీ డిప్యూటీ స్పీకర్ బాపట్ల శాసనసభ్యులు కోనా రఘుపతికి సచివాలయం అడ్మిన్ మధుబాబు స్వాగతం పలికినారు అనంతరం బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి ఇంటింటికి తిరిగి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి సంక్షేమ పథకాల బ్రోచర్ ను అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు అట్ల ప్రసాదరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు తోట కృష్ణ, బాపట్ల మండల అధ్యక్షులు కొకి రాఘవ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గవిని ఇందిర,14వ సచివాలయం అడ్మిన్ మధు బాబు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది, వార్డ్ వాలెంటీర్స్ మరియు వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగినది.

## అక్షయ్ రామ్ వైద్యానికి చర్చ్ సేవకులు రూ 27.400 సాయం



గోకవరం ప్రజాపాలన మార్చ్ 16: ఏజెన్సీ ముఖద్వారం మండల కేంద్రమైన గోకవరం గ్రామానికి చెందిన పోట్నూరి సతీష్ దంపతుల కుమారుడు రెండున్నర సంవత్సరాల అక్షయ్ రామ్ బోన్ మేరో వ్యాధితో చెన్నై వేలూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చిన్నారికి సంబంధించి వైద్యం కోసం మాస్టర్ ప్రేమ్ కుమార్ తంటికొండ వెళ్ళే దారిలో ఉన్న చర్చ్ లో అందరినీ అడిగి 27,400 రూపాయలు సేకరించి తూర్పు గోదావరి జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ సయ్యద్ షేర్ ఆలిషా సమక్షంలో మాజీ జడ్పిటిసి సభ్యులు పాలూరి బోసుబాబు కు అందజేశారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు 123వ జయంతి



గుడివాడ : అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతి సందర్భంగా గురువారం స్థానిక వాసవి చౌక్‌లోని అమరజీవి విగ్రహానికి అర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు పోకూరి మోహనరావు పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించి పెట్టిన స్వాతంత్ర సమరయోధుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. అయనకు భారతరత్న బిరుదుతో పాటు అమరావతిలో పొట్టి శ్రీరామలు క్యాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. అనతరం పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అర్యవైశ్య ప్రముఖులు కొనకళ్ళ సీతయ్య, శేగు వెంకటరామరావు, బొగ్గవరపు తిరుపతయ్య, జగ్గరావు, సుబ్బారావు, గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పాటూరు రామయ్యను దుశ్శాలువాతో సత్కరించిన కొమ్మినేని



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన రెడ్డి పేద ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ పథకాల పట్ల దివంగత ప్రముఖ సి. పి. ఎం. నేత పుచ్చలపల్లి సుందరయ్య జీవించి వుంటే సంతోషం వ్యక్తం చేసి వుండేవారని సీనియర్ పాత్రికేయులు, ప్రజాశక్తి పూర్వ సంపాదకులు, మాజీ ఎమ్మెల్యే పాటూరు రామయ్య పేర్కొన్నారు. కృష్ణా జిల్లా ఉయ్యూరు లో రోటరీ వృద్ధాశ్రమం సముదాయం లోని ఆయన నివాసంలో సి. రాఘవాచారి ప్రెస్ అకాడెమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు పాటూరు రామయ్య ను దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పలు సామాజిక అంశాలపై రామయ్య తమ అనుభవాలను పంచుకున్నారు. పేదల తరపున దశాబ్దాల పోరాటం జరిపిన అనుభవంతో, తమ కలలు వాస్తవ రూపం సంతరించు కోవడాన్ని చూస్తున్నామన్నారు. ప్రజా శక్తి సబ్ ఎడిటర్ గా పనిచేస్తోన్న సమయం లో పుచ్చలపల్లి సుందరయ్య తమకు వ్యవసాయ కార్మికుల విభాగం బాధ్యులుగా కూడా వినియోగించారని ఆయన తెలిపారు. ప్రస్తుతం పరిపాలనంతా పేదల సంక్షేమం దిశగా జరుగుతోందని ఆయన అభిప్రాయం వ్యక్తంచేశారు. ఒక నిరుపేద వ్యవసాయ కార్మికుడి కుటుంబంలో వైద్యం కోసం అప్పులు చేసుకునే పరిస్థితి లో మార్పు కనిపిస్తోందన్నారు. నిరుపేదబాల బాలికలు బూట్లు,యూనిఫారం దుస్తులు ధరించి,పుస్తకాలు నిండిన బ్యాగ్ లతో ప్రభుత్వ పాఠశాలలకు వెళుతుండడం తమకు ఎంతో సంతోషాన్నిస్తోందన్నారు. ప్రస్థుత కాలంలో జర్నలిజంలో విలువలు పూర్తిగా పడి పోవడం తమకు వేదన కలిగిస్తోందన్నారు. గతంలో ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తుల లేదా సంస్థల అభిప్రాయాలను, ఆరోపణలతో సమానంగా ప్రచురించే సాంప్రదాయం ఉండేదన్నారు. ప్రస్తుతం పలు మీడియా సంస్థలు అదేపనిగా ప్రభుత్వం పై, ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన రెడ్డి పై చేస్తోన్న దుష్ప్రచారం సరికాదన్నారు. విధాన నిర్ణయాల్లో ఉండే లోపాలు ఎత్తి చూపడంసరియైన పద్దతి అని ఆయన అన్నారు. ఎన్నికల అనంతరం ఏర్పడిన ప్రభుత్వం ప్రజాతీర్పుగా భావించాలని, ఎన్నికల్లో ఓటమి పాలైనవారు ప్రజల్లో వుంటూ వారి విశ్వాసాన్ని చూరగొని తిరిగి విజయం పొందడమే సరియైన పద్ధతి అని ఆయన పేర్కొన్నారు. సీనియర్ జర్నలిస్టుగా గుర్తుంచుకుని తమను గౌరవించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాము వ్రాసిన "వ్యవసాయ కార్మికోద్యమ సంక్షిప్త చరిత్ర", :"పాతూరి రామయ్య ఉద్యమం, జీవితం" పుస్తకాలను ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీ కొమ్మినేని శ్రీనివాసరావు కు ఆయన బహుకరించారు. ఈ కార్యక్రమం లో ప్రెస్ అకాడెమీ సెక్రెటరీ శ్రీ ఎం. బాల గంగాధర తిలక్, కంటెంట్ ఎడిటర్ శ్రీ కలమండ శరత్ బాబు , తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ పథకంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ఏర్పాటు

### ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు కు సీఈవో హామీ



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: డాక్టర్ వై.ఎస్. ఆర్. ఆరోగ్యశ్రీ పథకం అమలు లో పాత్రికేయులకు ఎదురవుతున్న సమస్యలకు సత్వర పరిష్కారం పొందేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీ కొమ్మినేని శ్రీనివాస రావు తెలిపారు. 104 హెల్ప్ లైన్" లోప్రత్యేకంగా నెంబరు.4 ను ప్రెస్ చేసి జర్నలిస్టులు తమ సమస్యలకు పరిష్కారం పొందవచ్చని ఆయన తెలిపారు. ఈ ఏర్పాటు ఏప్రిల్ నాటికి అందుబాటులో కి వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇందుకు ఆమోదం తెలిపిన ఆ సంస్థ సి.ఇ.ఒ. కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ముఖ్య కార్య నిర్వాహణాధికారి కార్యాలయంలో సి.ఇ. ఓ. శ్రీ యం.యన్.హరేంధిర ప్రసాద్, ఐ.ఏ.యస్ ను గురువారం కలిసి చర్చించారు. ఈ మేరకు ఒక వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహనరెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోన్న ఈ పథకం ద్వారా రాష్ట్రం లోని జర్నలిస్టులందరికీ ఉచిత వైద్య సేవలు నిరంతరాయంగా అందేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. తాము వివిధ జిల్లాలలో పర్యటించే సందర్భంలో, క్షేత్ర స్థాయి లో ఎదురవుతున్న వివిధ సమస్యల్ని పాత్రికేయులు, పాత్రికేయ సంఘాలు తమదృష్టికి తేవడం జరుగుతోందని చైర్మన్ పేర్కొన్నారు. పాత్రికేయులు తమ దృష్టి కి తెచ్చిన పలు సమస్యల్నిసమాచార పౌర సంబంధాల కమీషనర్ శ్రీ టి. విజయకుమార్ రెడ్డి తో సైతం సంప్రదించి పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ముఖ్య కార్య నిర్వాహణాధికారి (సి.యి.ఓ.) శ్రీ యం.యన్.హరేంధిర ప్రసాద్, ఐ.ఏ.యస్ మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీ పథకం అమలులో ఎదురవుతున్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తున్నామన్నారు. ఈ విధానాన్ని నెలరోజుల లోపు అందుబాటులోకి తెస్తామని ఆయన తెలిపారు. ఆరోగ్యశ్రీపథకాన్ని 2023–24 సంవత్సరానికి వర్తింప చేసే విధంగా సమాచార పౌర సంబంధాల కమీషనర్ తో కలిసి అన్ని చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తరువులు వెలువడనున్నాయన్నారు. నిరంతరాయంగా ఉచిత వైద్య సేవలు జర్నలిస్టులకు అందేవిధంగా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమం లో ప్రెస్ అకాడమీ సెక్రెటరీ ఎం. బాల గంగాధర తిలక్, కంటెంట్ ఎడిటర్ శ్రీ కలమండ శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసిన మహనీయుడు

జగ్గయ్యపేట :జగ్గయ్యపేట పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు గారి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జగ్గయ్యపేట పట్టణంలో జమ్మి చెట్టు సెంటర్ నందుగల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి తెదేపా శ్రేణులతో కలిసి జగ్గయ్యపేట మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు విగ్రహానికి పూలమానులు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల పితామహుడు, ఆంధ్ర రాష్ట్ర అవతారణ కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసిన మహానీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అన్నారు. ఈ కార్యక్రమంలో నూకల కుమార్ రాజా, గట్టిడి దుర్గాప్రసాద్,మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, గింజుపల్లి రమేష్, కానూరి కిషోర్, కర్రి చిన్న వార్డు కౌన్సిలర్లు పేరం సైదేశ్వరరావు, సంగెపు బుజ్జిబాబు, గొట్టే నాగరాజు, ఇర్రి నరసింహారావు, నూకల బాలకృష్ణ, నాయకులు బేతు ప్రభాకర్, పున్నా ఉపేంద్ర, గుంజ నరసయ్య, షేక్ ఇంతియాజ్, కొప్పు సుధాకర్, మద్దుల ఉమా మహేశ్వర రావు, రాయపూడి శ్రీకాంత్, కర్లపాటి కొండ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## గ్రాడ్యుయేట్ ఎన్నికలతో రాక్షసపాలన అంతం

విశాఖపట్నం :ప్రజల చూపు ప్రజాస్వామ్యం వైపు అని ప్రజలు నిరూపించబోతున్నారని టిడి పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్డి నజీర్ అన్నారు.గెలవడం కోసం వైసిపి అరా చకాలు అన్నీ చేస్తోందని చెప్పారు. సేవా భావంతో నియమిస్తు న్నామని ఏర్పాటు చేసిన వాలంటీర్ వ్యవస్థ తో పని చేయిస్తోందని చెప్పారు.పంచా యతీ ఎలక్షన్ల నుంచి ఎమ్మెల్సీ ఎలక్షన్ల వరకూ వాలంటీర్లను బ్రోకర్లుగా వాడు కున్నారని,గ్రాడ్యుయేట్ ఎన్నికలతో రాక్షసపాలన అంతం కాబోతోందని, దొంగ ఓట్లు సృష్టించడం, డబ్బు ప్రభా వంతో గెలవాలనుకోవడం దుర్మార్గ మని అన్నారు.

## ఈడీ ఉల్లంఘనలు- అందుకే హాజరు కాలేదు

న్యూఢిల్లీ, మార్చి 16, :ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఈడీ ఎదుట హాజరు కావాల్సి ఉన్న కవిత ఇవాళ హాజరు కాబోరని ఆమె తరపు లాయర్ సోమా భరత్ స్పష్టం చేశారు. కవిత ఈడీ అధికారులకు రాసిన లేఖను ఈడీ కార్యాలంయలో ఇచ్చిన తర్వాత ఆయన మడియాతో మాట్లాడారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కవిత గురువారం ఈడీ విచారణకు హాజరు కాబోవడం లేదని ఆయన ప్రకటించారు. కవితపై కేంద్రం కక్షగట్టి తప్పుడు కేసులు పెట్టించి .. ఇబ్బంది పెట్టాలని చూస్తోందని కవిత తరపు లాయర్ భరత్ ఆరోపించారు. మహిళల్ని ఇంటి దగ్గరే విచారించాలన్న నిబంధన పాటించడం లేదు కాబట్టే హాజరు కావడం లేదన్నారు. అనారోగ్యం కారణంగా హాజరు కావడం లేదని జరుగుతున్న ప్రచారం కరెక్ట్ కాదని కవిత లాయర్ స్పష్టం చేశారు. ఈడీకి కొన్ని డాక్యుమెంట్లను కూడా ఇచ్చామన్నారు. ఈడీకి లాయర్ ద్వారా కవిత పంపిన లేఖలో ప్రధానంగా ఐదు అంశాలను ప్రస్తావించారు. తన ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరుగుతోందని.. సుప్రీం కోర్టులో విచారణ తర్వాతే ఈడీ ఎదుట హాజరవుతానని లేఖలో తెలిపారు. తన ఫోన్ సీజ్ చేసినట్లుగా సమన్లలో ప్రస్తావించలేదన్నారు. వ్యక్తిగతంగా హాజరు కావాలని కూడా సమన్లలో లేదని.. అందుకే లాయర్‌తో డాక్యుమెంట్లను పంపానని లేఖలో కవిత పేర్కొన్నారు. ఇవే విషయాలను మీడియాకు వెల్లడించిన కవిత లాయర్ భరత్.. సుప్రీంకోర్టు విచారణ తర్వాతనే విచారణకు సహకరిస్తామన్నారు. మహిళా రిజర్వేషన్లపై ఢిల్లీలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం కోసం కవిత రెండు రోజుల కిందటే ఢిల్లీకి వచ్చారు. ఈ కారణంగా గురువారం ఆమె ఈడీ విచారణకు హాజరవుతారని అనుకున్నారు. ఉదయం పదకొండు గంటలకు ఆమె హాజరు కావాల్సి ఉంది. ఆ సమయంలో మీడియా సమావేశం ఉంటుందని సమాచారం ఇచ్చారు. అందుకే ఆలస్యంగా వెళ్తారని అనుకున్నారు అయితే మీడియా సమావేశం పెట్టలేదు. కానీ పదకొండు గంటలకు కవిత లాయర్ ఓ లేఖను తీసుకుని ఈడీ కార్యాలయానికి వెళ్లారు. ఈడీ చట్టాలను ఉల్లంఘిస్తోందని ఇంటి దగ్గరే ప్రశ్నించాలనే నిబంధనలు ఉన్నా పట్టించుకోవడం లేదని.. ఆరోపిస్తూ కవిత సుప్రీంకోర్టులో బుధవారం పటిషన్ దాఖలు చేశారు. దానిపై విచారణను 24వ తేదీన చేపడతామని సుప్రీంకోర్టు తెలిపింది. కవిత విచారణకు సహకరించడం లేదన్న అభిప్రాయానికి ఈడీ వస్తే ఆమెను అరెస్ట్ చేసే అవకాశాలు ఉన్నాయని తాజా పరిణామాల ద్వారా అంచనా వేస్తున్నారు. విచారణకు హాజరైన తర్వాత అయినా ఆమెను అరెస్ట్ చేస్తారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. అయితే .. ఈడీ విచారణ కోసం ఢిల్లీకి వచ్చి..ఢిల్లీలోనే ఉన్న కవిత చివరి క్షణంలో హాజరు కావడానికి వెనుకడుగు వేయడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు ఈడీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది కీలకంగా మారింది.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 17, మార్చి 2023

# మహిళా రిజర్వేషన్ల మాట మరిచారా ?

చట్టపరంగా లేదా రాజకీయ పార్టీలు స్వచ్ఛందంగా మహిళలకు తగినంత ప్రాతినిధ్యం కల్పించకపోవటం మనది ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామిక దేశమని ప్రచారం చేసుకోవటాన్ని అపహాస్యం చేస్తున్నది. అన్నింటికంటే పెద్ద వైరుధ్యం, సిగ్గుచేటైన అంశం ఏమంటే ఎన్నికలలో మూడో వంతు సీట్లు మహిళలకు రిజర్వు చేసేందుకు ముందుకు రాని పార్టీలు మరోవైపున నేరచరితులకు పెద్ద పీట వేసేందుకు ముందుకు వస్తున్నాయి. దోషులుగా తేలేంతవరకు నిందితులు తప్ప ఎవరూ నేరస్థులు కాదనే నిబంధనను అవకాశంగా తీసుకొని వారి కండ బలాన్ని తోడు చేసుకొనేందుకు బరిలో నిలుపుతున్నాయి. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల అంశం 1974లో ముందుకు వచ్చింది. ఇంకా చెప్పాలంటే అంతకు ముందు నుంచే నలుగుతోంది. దీనికి సంబంధించి రాజ్యసభలో 2010లో ఆమోదం పొందిన బిల్లును 108వ రాజ్యాంగ సవరణ అని కూడా అంటారు. అప్పటి నుంచి 2014, 2019లో రెండు లోక్‌సభల గడువు తీరి రద్దయి ఉనికిలోకి వచ్చిన మూడవ సభలో కూడా ఇంతవరకు ఆమోదం పొందలేదు, ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉంది. వర్తమాన లోక్‌సభ 2024లో రద్దయ్యే లోగా ఆమోదం పొందుతుందా? ఆ ప్రక్రియ తరువాత రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించాల్సి ఉంటుంది. దీనికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద శుక్రవారం నాడు ఉదయం పదిన్నర నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు భారీ ఎత్తున మద్దతుదార్లతో కలసి బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత దీక్ష చేశారు. సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి దీక్షను ప్రారంభించారు. లాంఛన ప్రాయమైన ఈ దీక్ష ద్వారా మరుగున పడేసిన ఈ అంశాన్ని ఆమె ఒక్కసారి దేశ దృష్టిని ఆకర్షించేట్లు చేశారు. దీని పర్యవసానాలు ఏమిటి ? మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలనే ప్రతిపాదన వచ్చినపుడు రాజ్యాంగసభ లేదా పరిషత్ లోని కొందరు పురుషులతో పాటు కొందరు మహిళా సభ్యులు కూడా అంగీకరించలేదు. నిజానికి ఈ అంశం 1931 లోనే చర్చకు వచ్చింది. గాంధీజీ కూడా రిజర్వేషన్లను వ్యతిరేకించారు. 1931లో నాటి బ్రిటిష్ ప్రధానికి సరోజినీ నాయుడు తదితరులు రాసిన లేఖలో చట్టసభల్లో మహిళల నియామకం, రిజర్వేషన్లు, కో ఆప్షన్ వంటి చర్యలను అవమానకరమైన విగానూ, హానికరమైనవిగానూ పరిగణిస్తున్నా మని పేర్కొన్నారు. తరువాత కాలంలో దీన్ని ఏ పార్టీ కూడా వ్యతిరేకించలేదు. చట్టసభలలో ఆశించిన మేరకు ప్రాతినిధ్యం పెరగలేదు. 1974లో దేశంలో మహిళల స్థితిగతుల గురించి ఒక కమిటీ చేసిన సిఫార్సులలో స్థానిక సంస్థలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలన్నది ఒకటి. చట్ట సభల్లో రిజర్వేషన్లను తిరస్కరించింది. అప్పటి నుంచి ఈ డిమాండ్‌కు క్రమంగా మద్దతు పెరిగింది.తరువాత 1988లో జాతీయ మహిళా దృష్టి కోణ పథకం (నేషనల్ పరస్పెక్టివ్ ప్లాన్ ఫర్ ఉమెన్) కమిటీ స్థానిక సంస్థలలో మహిళలకు 30 శాతం స్థానాలను రిజర్వు చేయాలని సిఫార్సు చేసింది. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నపుడు 1992-93 సంవత్సరాలలో 73, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా మూడో వంతు స్థానాలను రిజర్వు చేశారు. దీని ప్రకారం మూడవ వంతు కనీసంగానూ, తరువాత ఏ రాష్ట్రమైనా కోరుకుంటే 50 శాతం వరకు కూడా పెంచుకొనే అవకాశం కల్పించారు. ఆ మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో సహా కొన్ని రాష్ట్రాలు ఆమేరకు సగం సీట్లు రిజర్వు చేశాయి. తరువాత 1996 సెప్టెంబరు 12న దేవెగౌడ ప్రధానిగా ఉన్నపుడు లోక్‌సభలో తొలిసారిగా మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టారు. అది వీగింది, తరువాత ప్రతి లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టటం ఆమోదం పొందకుండానే సభలు రద్దు కావటం చరిత్రగా మిగిలింది. తరువాత 2008లో యుపిఏ సర్కార్ రాజ్యసభలో బిల్లును ప్రవేశపెట్టింది. స్టాండింగ్ కమిటీకి పంపగా దాన్ని ఆమోదించాలని 2009 డిసెంబరులో సిఫార్సు చేసింది. మంత్రివర్గం 2010 ఫిబ్రవరి 25న ఆమోదం తెలిపింది. మార్చి తొమ్మిదవ తేదీన ఓటింగ్‌కు పెట్టగా 199-1తో ఆమోదం తెలిపారు. తరువాత లోక్‌సభ, సగానికి పైగా రాష్ట్రాలు ఆమోదం తెలిపి ఉంటే అది చట్టరూపం దాల్చి ఉండేది. ఇంతవరకు అది జరగలేదు. రాజ్యసభ ఆమోదించినదాని ప్రకారం మూడో వంతు సీట్లు అంటే 543కు గాను 181 స్థానాల్లో మహిళలు ఉండాలి. వర్తమాన లోక్‌సభలో 78 మంది అంటే 14.3 శాతం మాత్రమే ఉన్నారు. మంత్రులు కూడా ఇదే దామాషాలో కొలువు దీరారు. అంతకు ముందు ఉన్నవారి కంటే మంత్రుల సంఖ్య తగ్గింది. అన్ని రాష్ట్రాల అసెంబ్లీలలో కేవలం తొమ్మిది శాతమే ఉన్నారు. వివిధ దేశాల పార్లమెంట్లలో ఉన్న మహిళా ప్రాతినిధ్యం గురించి అంతర పార్లమెంటరీ యూనియన్ 2022లో సేకరించిన సమాచారం ప్రకారం సగానికిపైగా, దగ్గరగా మహిళలున్న పార్లమెంట్లు రువాండా (61.25), క్యూబా (53.22), బొలీవియా (53.08), న్యూజిలాండ్ (50.42), యుఏయి (50), మెక్సికో (48.2), నికరాగువా (47.25) ఉన్నాయి. ఇరవై దేశాలలో 40 శాతంపైగా, ప్రపంచ వ్యాపితంగా సగటున 26శాతం ఉన్నారు. 2020లో ప్రపంచంలో 193 దేశాలలో మన స్థానం 143 కాగా మన కంటే మెరుగ్గా ఉన్న దేశాలు నేపాల్ 43, బంగ్లాదేశ్ 98, పాకిస్థాన్ 106వ స్థానంలో ఉండగా శ్రీలంక 182వదిగా ఉంది. మన పార్లమెంటులో రిజర్వేషన్ల బిల్లు చర్చకు వచ్చినపుడు ఓబిసి, దళిత, గిరిజన మహిళల భుజాల మీద తుపాకి పెట్టి బిల్లును అడ్డుకున్న ఘనులు ఉన్నారు. ఏ సామాజిక తరగతికి చెందిన వారు అన్నదానితో నిమిత్తం లేకుండా మొత్తంగా మహిళలు అన్ని సామాజిక తరగతుల్లో వివక్షకు గురవుతున్నారు. అందువలన రిజర్వేషన్లు పెడితే ధనికులు, మనువు చెప్పినదాని ప్రకారం ఎగువ నిచ్చెన మెట్ల మీద ఉన్న మహిళలే ఆ ఫలాలను అనుభవిస్తారంటూ అడ్డుకున్నవారు కొందరు. రిజర్వేషన్లు అడగటం, ఇవ్వటం అంటే మహిళలను కించపరచటమేనని వాదించిన వారూ లేకపోలేదు. పైకి కారణాలు ఎన్ని చెప్పినప్పటికీ దేశంలో ఫ్యూడల్ భావజాలం బలంగా ఉండటమే బిల్లు ఆమోదం పొందటానికి ఆటంకంగా ఉందని చెబుతున్నవారు ఉన్నారు. స్థానిక సంస్థలలో ఎన్నికైన మహిళలు పేరుకు ఆ స్థానాల్లో ఉన్నా భర్త లేదా కుటుంబంలోని ఇతర పురుషులే పెత్తనం చేస్తున్నారన్నది కూడా పాక్షిక సత్యమే. మరోవైపున మహిళలు ఉన్న చోట కేటాయింపులు, పౌర సేవలు ముఖ్యంగా మహిళలకు సంబంధించిన అంశాలకు పెరిగినట్లు, సాధికారత, ఆత్మగౌరవం పెరిగినట్లు కూడా సర్వేలు వెల్లడించాయి. గుర్తింపు పొందిన ప్రతి రాజకీయ పార్టీ చట్టసభలకు పోటీ చేసే వారిలో నిర్ణీత శాతంలో మహిళలు ఉండేట్లు చూడాలన్న ప్రతిపాదనకు ఆమోదం రాలేదు. దీని వలన ఓడిపోయే చోట్ల వారిని పోటీకి దింపుతారనే విమర్శకూడా వచ్చింది. చట్టపరంగా లేదా రాజకీయ పార్టీలు స్వచ్ఛందంగా మహిళలకు తగినంత ప్రాతినిధ్యం కల్పించకపోవటం మనది ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామిక దేశమని ప్రచారం చేసుకోవటాన్ని అపహాస్యం చేస్తున్నది. అన్నింటికంటే పెద్ద వైరుధ్యం, సిగ్గుచేటైన అంశం ఏమంటే ఎన్నికలలో మూడో వంతు సీట్లు మహిళలకు రిజర్వు చేసేందుకు ముందుకు రాని పార్టీలు మరోవైపున నేరచరితులకు పెద్ద పీట వేసేందుకు ముందుకు వస్తున్నాయి.

# ఎందుకింత నిర్లక్ష్యం ?

ఒక తెలుగు పాట రచయితను ప్రపంచమే గుర్తించి హారతి పడుతున్న వేళ...కవులు, రచయితలు, కళాకారులతో ఈ తెలుగు నేల కళకళలాడాల్సిన చోట...ఒక ప్రకృతి పండుగ అందునా కవుల పండుగగా చెప్పుకునే తెలుగు సంవత్సరాది ఉగాది వేడుకలు కూడా చేయలేని భావ దారిద్ర్యంలో ఆంధ్ర రాష్ట్రం ఉండటం సిగ్గుచేటు. ఈ నాలుగేళ్లలో సాహిత్య, సాంస్కృతిక ఉత్సవాలకు అంత ప్రాధాన్యత ఇస్తున్నట్టు మచ్చుకైనా ఒక కార్యక్రమం జరిపిన దాఖలా లేదు. కవులు, కళాకారులు, రచయితలు, సాహితీవేత్తల వివరాలు కూడా ఈ ప్రభుత్వం దగ్గర పూర్తిగా ఉన్నట్టు లేదు. లబ్ధప్రతిష్టులకు వైయస్సార్ లైఫ్ టైం అఛీవ్‌మెంట్ అవార్డు ఇవ్వటం తప్ప మరి ఇతర కార్యక్రమాల్ని జరపడం లేదు. సాహిత్య సాంస్కృతిక ఉత్సవం అంటే కేవలం వైయస్సార్ పురస్కారం ఒక్కటే కాదు. సాంస్కృతిక శాఖ, దానికి చైర్మన్లు, అధికార భాషా సంఘాలు, సాహిత్య అకాడమీలు, డైరెక్టర్లు అంతా అలంకారప్రాయమైన వ్యవస్థగా ఉండంతో కవులు, రచయితలు కళాకారులకు శాపంగా మారింది.అంతర్జాతీయ కవితా దినోత్సవాలు జరపడం లేదు. మాతృభాషా దినోత్సవాలు కూడా మొక్కుబడి కార్యక్రమాలు అయిపోయాయి. ఈ ప్రభుత్వం కవులు, కళాకారులు, రచయితలను ఎందుకు పక్కన పెట్టేసింది? ఎందుకు ఈ ప్రభుత్వానికి సాహిత్య, సాంస్కృతిక విషయాల పట్ల అంత నిర్లక్ష్యం? మీరు స్కూళ్లల్లో పిల్లలు చదువుకునే పాఠ్యాంశాలు రాయడానికి, వాళ్ల క్రమశిక్షణకు, ఉన్నతికి, వ్యక్తిత్వానికి అవసరమైన కథలు రచనలు అందించడానికి కవులు, రచయితలు, కళాకారులు కావాలి. కానీ పురస్కారాలు ఇవ్వడానికి వీరు అర్హులు కాదు. బహుశా కవుల్ని, సాహితీవేత్తల్ని, రచయితల్ని, కళాకారులని నిషేధించిందా ఈ ప్రభుత్వం? ఎందుకింత వివక్ష? తెలుగు భాషకి, ప్రజల ఆచార సాంప్రదాయాలకు సంస్కృతికి మూలమైన ఈ సాహిత్య, సాంస్కృతిక శాఖలను ఎందుకు చీకటిలోకి నెట్టారు. రాష్ట్రమంతా ఉగాది కవి సమ్మేళనాలతో, పురస్కారాలతో కవులు, సాహితీవేత్తల సంబరాలతో సంతోషంగా ఉండాల్సిన ఈ ఉగాదిని చూస్తుంటే ప్రతి కవీ కళాకారుడు సాహితీవేత్త నేడు మాకు ఉగాదులు లేవు..ఉషస్సులు లేవు...అన్నట్టు రస హీనంగా,



కళావిహీనంగా ఆంధ్రదేశముంది. కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలోనూ ఉగాది వేడుకలు జరిగేవి. ఆయా జిల్లా కవులు, రచయితలు, కళాకారులు, సాహితీవేత్తలతో సంతోష సంబరాలు సాగేవి. ఇప్పుడు అవి ఏమీ లేక కోకిల కూయని వసంతంలా మిగిలిపోయింది ఆంధ్ర రాష్ట్రం. ఆంధ్ర రాష్ట్ర మొత్తం తిరిగినా 5,000 మంది కవులకు మించి ఉండరు. అంతమందికి సన్మాన సత్కారాలు, పురస్కారాలు ఇచ్చినా, సంబరాలు జరిపినా సంవత్సరానికి ఒక్కసారి కోటి రూపాయలు కూడా కావు. అందరి సంక్షేమం కోరే ఈ ప్రభుత్వం కవులు, కళాకారుల, రచయితల, సాహితీవేత్తల ఆదరణను ఎందుకు విస్మరించింది? ప్రతి కళాకారుడికి రచయితకు, కవులకు, గుర్తింపు కార్డులు ఇచ్చి వారికి ప్రతి నెలా గౌరవ వేతనం ఇచ్చి, వారంతా రాష్ట్ర వ్యాప్తంగా సాహితీ సభలు, సమావేశాలకు వెళ్లేందుకు వీలుగా బస్సు, రైలు వంటి ప్రయాణాలు కోసం ఉచిత పాసులు ఏర్పాటు చేయడం ఈ ప్రభుత్వానికి ఏమంత భారం ? కరోనా అనంతరం గొప్ప గొప్ప కవులు, కళాకారులు, రచయితలు, సాహితీవేత్తలు ఒక్కొక్కరుగా అనారోగ్యాల పాలై కనుమరుగు అవుతున్నారు. ఇట్లాంటి సందర్భంలోనైనా రాబోయే తరాలకు వారసులుగా యువ కవుల్ని, రచయితల్ని, కళాకారుల్ని, మధ్యతరం కవుల్ని, కళాకారుల్ని, రచయితల్ని, వృద్ధ కళాకారుల్ని, కవులు రచయితల్ని ఒక పూర్తి కాల ప్రభుత్వ పాలనలో ఒక్కసారైనా గౌరవించుకోవాల్సిన బాధ్యత, సత్కరించుకోవాల్సిన ఆవశ్యకత ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదా? దళిత బహుజన మైనార్టీ వంటి అస్తిత్వవాద కవులకు రచయితలకు కళాకారులకు సాహితీవేత్తలకు పూర్తిగా ఆదరణ లేకుండా పోయింది. వారు పుస్తకాలు అచ్చు వేసుకోవడానికి కూడా ఈ ప్రభుత్వం ఆసరా కాలేకపోతున్నది. వేసిన పుస్తకాల్ని కూడా మొక్కుబడిగానే గ్రంథాలయాలకు 5 లేక 10 కాపీలు చొప్పున తీసుకుని వారి కళ్ళ నీళ్లు తుడిచారు. ఆ విషయాన్ని ఈ ప్రభుత్వం గుర్తించాల్సిందిగా కోరుతున్నాం. ఒకసారి ఈ వైపుగా ఆలోచన చేయవలసిందిగా ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాం.

## వర్ణాంతర ఈ యుగ సంకేతం

ఆ అక్షర శిల్పాలు చెక్కి చెక్కి
ఆయన చేతులకు
రంధ్రాలు అయ్యాయి
ఆ సామాజిక కృషీవలుడు
ఎన్నో గుంతలు పుడ్చాడు
ఎన్నో కట్టడాలు కట్టాడు
ఒక్కడే రెండు చేతుల మీదుగా
ఎంత చేశాడో....!
ఆధునిక పాలకులు
ఆ కట్టడాలు కూల్చాలని
ప్రయత్నిస్తున్నారు
వారికి ఆ పునాదులు అర్థం కాక
ఆ గోతుల్లో సజీవ సమాధులవుతున్నారు
ఇప్పుడు అతడు సృష్టించిన తుఫాను
వాళ్ల ఇళ్లలోకి వచ్చింది
వాళ్ల పిల్లలు
కులం గోడలు దూకుతున్నారు
సమాజం రాను రాను
సమ్మిశ్రితం అవుతుంది
నెహ్రూ కుమార్తె
ఒక పార్శీని ప్రేమించినప్పుడు
బ్రాహ్మణ కుటుంబం
గజ గజ లాడింది
గాంధీ తాను నమ్మిన
చతుర్వర్ణ సిద్ధాంతం నుండి తొలగి
రెండు పూలదండలతో
ఇందిరాగాంధీకి నామవాచక
మకుటమయ్యాడు.
ఇందిరా గాంధీ అంటే
బ్రాహ్మణ బనియా సమ్మిశ్రిత
ఏలిక రూపం
ఎరిక్ ఫామ్ ప్రేమ గురించి చెబుతూ
ప్రేమ అంతఃపురాలకు
అతీతమైనది అన్నాడు
ప్రేమ ఒక జీవన గానమని,
ప్రేమ ఒక పరిణామ స్రవంతి అని
ప్రేమ అన్ని సామాజిక అంతరాల్ని
ధ్వంసిస్తుందని చెప్పాడు
ప్రేమ ఒక తాత్విక రూపం
రాబర్ట్ బ్రిఫాల్ట్
"ప్రతి తల్లి గొప్ప ప్రేమికురాలు
ప్రతి ప్రేమికురాలు
గొప్ప తల్లి" అన్నాడు.
భారత ఉపఖండమంతా
సంకరమే అని
అంబేద్కర్ చెప్పాడు
మానవ పరిణామ వాదం
ఆయన చెప్పినప్పుడు
వీరికి అర్థం కాలేదు
నెహ్రూ లేడీ మౌంట్ బాటన్
చరణ పీఠంపై
ఖండాంతర ప్రేమ పాఠాలు చదివాడు
ప్రేమనేది
సప్త సముద్రాలను ఏకం చేస్తుంది
ఉపరితల కుల సమాజమంతా
ఒక అభాస
వారు డజన్ల కొద్దీ శునకాలను
పెంచుతున్నారు
నిజమే! అవన్నీ హైబ్రిడ్ శునకాలే
డాబర్‌మేన్ ఎలా ఆవిర్భవించిందో
వీరికి తెలియదా?
అతడు వర్ణాంతానికి
ఎదురు నిలబడ్డ వాడు
అంత అంతఃపురంలో
చిన్న పాప ఏడుపు లేదు
జంతువుల అరుపులు మాత్రమే
సృజనాన్ని ఇవ్వవు కదా!
వాడు పరపరాగ సంపర్కంతో
నర్సరీలో మొక్కలు పెంచి
రంగు రంగుల పూల
వనాలని సృష్టిస్తూ
వ్యాపారం చేస్తున్నాడు
రాష్ట్రాంతరాలకు దేశాంతరాలకు
వ్యాపారం సాగుతుంది
తన కూతురు కులాంతర
వివాహిత అయింది
భగ్గుమన్నాడు
ప్రకృతికి తన బిడ్డకు ఉన్న
అంతఃస్సంబంధం
ఈ కులవాదికి బోధపడలేదు
మార్క్స్ మంత్రి కుమార్తెను ప్రేమించాడు.
బెట్రాండ్ రసెల్
ఎన్నో జాత్యాంతర
పెళ్లిళ్లు చేసుకున్నాడు
పెండ్లికి కులం లేదని
తాపీ ధర్మారావు చెప్పాడు
తమ బిడ్డల ముందడుగుకు
ఎందుకు వారు
ఆందోళన చెందుతున్నారు
హెన్రీ మోర్గాన్
అన్ని జాతులు సమ్మిశ్రితమైనవే
అని చెప్పాడు కదా!
సమాజాన్ని మార్చే సూత్రాలను
అంబేద్కర్ బోధించాడు కదా!
కులం గోడలు కూలుతున్న చప్పుడుకు
ఆయన నిలువెత్తు సాక్ష్యం కదా!
బౌద్ధం పుడుతుంది
బుద్ధి వికసిస్తుంది
సమాజ మార్పుకు
అడ్డువస్తున్న శక్తులన్నీ
ప్రేమ ముందు ఓడిపోతున్నాయి
మీరు సృష్టించుకున్న దేవుళ్ళందరూ
కులాంతరీతులే
గాంధారివో దళితజాతి యువతి
ధృతరాష్ట్రుడు క్షత్రియుడు
అనబడుతున్నాడు
మరి దుర్యోధనాధులది
ఏ కులం?
ఇక పాండవులకు కులమే లేదు
మీరు ఎందుకు కులం ఊబిలో కూరుకు
పోతున్నారు?
కుల నిర్మూలనాయుధం ధరించండి.
సమ సమాజ మార్పునకు
నడుం కట్టండి
మార్పు అనివార్యం
ఇది వర్ణాంతర
భారత యుగ సంకేతం.

**డా.కత్తి పద్మారావు**
**సెల్: 9849741695**

## నా కోరిక

### బి ఎస్. రాములు సామాజిక తత్వవేత్త

కోరికలు దుఃఖానికి హేతువు అన్నాడు బుద్ధుడు. అయితే ఆధునిక కాలం కోరికలు ఎప్పటికప్పుడు కొత్త కోరికలు లేకుండా సామాజిక జీవనం అభివృద్ధి సాధ్యం కావడం లేదు. అందువల్ల నాకు కొన్ని కోరికలు న్నాయి. ఇవి చివరి కోరికలు కావు. జీవన గమనం లో అనుభవం లో పుట్టుకు వచ్చిన కోరికలివి. నేను 1987 నుండి తాత్విక భావజాల రంగంలో "ఆలోచన ఆచరణలో మధ్య వైరుధ్యం" తో మొదలు పెట్టినాను. దీనిపై అరుణతార మాస పత్రికలో రెండేళ్లపాటు చర్చలు జరిగాయి. అదే కాలంలో ఉదయం దిన పత్రికలో కుల సమస్యపై రాసాను. 1991లో గతితర్క తత్వ దర్శ న భూమిక" రాసాను. గతితర్కం అంబేద్కరిజం మార్క్సిజం, అంబేద్కరిజం సోషలిజం, బహుజన తత్వం , మొదలుకొని చాలా రాసినాను. బౌద్ధం సోషలిజం మార్క్సిజం అంబేద్కరిజం అనే పుస్తకం ఇటీవల వెలువరించినాను ఇలా అనేక పుస్తకాలు వేసినాను. ప్రసంగాలు చేసినాను. ఉద్యమాలు నిర్మించినాను . ఆరెస్సెస్ లో పని చేస్తూ యం యస్ గోల్వాల్కర్ గురూజీని చూసినాను. వరవర రావు అల్లం రాజయ్య త్రిపురనేని మధుసూదన రావు గద్దర్ , కూర రాజన్న, కొండపల్లి సీతారామయ్య, ముప్పావు లక్ష్మణరావు గణపతి, తో కలిసి పని చేసినాను. బహుజన ఉద్యమంలో సత్యమూర్తి కొండా లక్ష్మణ్ బాపూజీ, విజిఆర్ నారోని, దళిత కళామండలి మాస్టార్జీ, కాన్సీరాం, బొజ్జా తారకం కత్తి పద్మారావు ఉ సాంబశివరావు ఇంగిలాల రామ చంద్ర రావు చార్వాక రామకృష్ణ లతో కలిసి పని చేసినాను. 1992 నుండి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ రచయితల కళాకారుల మేధావుల ఐక్య వేదిక గా దరకమే ఐక్య వేదికను నిర్మించినాము. బుద్ధుడు నుండి మహాత్మా జ్యోతిరావు పూలే అంబేడ్కర్ పెరియార్ రామస్వామి నాయకర్ ల వారసత్వాన్ని స్వీకరించినాను. 1996 నుండి తెలంగాణా మలి దశ ఉద్యమాన్ని ప్రారంభించినాము. 2005 నుండి కెసిఆర్ తో కలిసి పని చేసినాను. కలిసిన వారికి పుస్తకాలు ఇచ్చినాను. గతితార్కిక తత్వ దర్శనం భూమిక మూడు ముద్రణలు అయిపోయాయి. మిగతా రచనలు అనేకసార్లు పత్రికల్లో పుస్తకాల్లో పునర్ ముద్రణ పొందాయి. భారతీయ చరిత్ర శూద్ర దృక్పథం ప్రచురించినాను. మూడేళ్లకో కొత్త తరం వస్తున్నది. చదివేవారికి ఎందరికో పిడిఎఫ్ లో పుస్తకాలు పంపినాను. తెలంగాణ ఉద్యమం కోసం 42 పుస్తకాలు వేసి పంచినాను. తెలంగాణ తల్లి రూప కల్పన చేసినాను. మార్క్సిజం లో తీసుకోవలసినవి వదిలేయాల్సినవి విశ్లేషించినాను. ప్రజాస్వామ్య సోషలిజం ఓటు హక్కు విలువను భారత రాజ్యాంగం విశిష్టతను తెలిపినాను. 74 ఏళ్ల వయసిపుడు. 50 ఏళ్లుగా సామాజిక ఉద్యమాలలో పని చేస్తు అనేక కథలు నవలలు రాసినాను . 102 పుస్తకాలు చేసినాను. విశాల సాహితి నిర్మించినాను. ఎందరి రచనలో ప్రచురించినాను. తెలంగాణ బీసీ కమిషన్ తొలి చైర్మన్ గా పని చేసినాను. భారత రాజ్యాంగం లో బీసీ ఎస్సీ ఎస్టీల అంశాలు కలిపి బీసీ నోట్ బుక్ చేసినాను. ఇతర రాష్ట్రాల బీసీ కమిషన్ నివేదికలను మండలి కమిషన్ నివేదికను తెలుగులో ప్రచురించి పంచినాము. ఈ 50 ఏళ్ల అనుభవాలనుండి కొన్ని కోరికలు కోరుతున్నాను ఆనాడు. యువతరం చైతన్యంతో ఉద్యమాలను ఉద్యమ రాజకీయాలను ఉద్యమ సాహిత్యాన్ని ముందుకు తీసుకు వెళ్ల వలసిందిగా నూతన సమాజ నిర్మాణం చేయ వలసిందిగా శాంతియుత పద్ధతిలో రాజ్యాధికారం చేపట్టవలసిందిగా ఆదర్శ వంతంగా ప్రభుత్వాలను కుల మతాలకు అతీతంగా నడిప వలసిందిగా నిరుద్యోగం సమస్య పరిష్కరించి అందరికి ఉపాధి కల్పించ వలసిందిగా కోరుతున్నాను. సమాజాన్ని అభివృద్ధి పథంలో లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థను ముందుకు తీసుకు వెళ్ల వలసిందిగా కోరుతున్నాను.

## అమరజీవి పోరాట పటిమను విద్యార్థులు అలవరచుకోవాలి: వ్యవసాయ కళాశాలఅసోసియేట్ డీన్ ఇన్ ఛార్జ్ డా.ఎస్.రత్న కుమారి



బాపట్ల జిల్లా ప్రజా పాలన మార్చి 16. :వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ ఇన్ ఛార్జి డా.ఎస్.రత్నకుమారితెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచమంతా చాటిన తొలి వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు గారనీ, ఆ మహనీయుని స్మరించుకోవడం మాత్రమే కాక ఆయన పోరాట పటిమను ప్రతి విద్యార్థి అలవరచుకోవాలని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ ఇన్ ఛార్జ్ డా.ఎస్..రత్న కుమారి అన్నారు. వ్యవసాయ కళాశాలలో జరిగిన పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ లక్ష్యం ఉన్నతమైనదైనప్పుడు దాని సాధనకు ప్రతి విద్యార్థి తీవ్రంగా శ్రమించాలని, ఆ లక్ష్య సాధనకు త్యాగాలు చేయడానికి కూడా సిద్ధంగా ఉండాలని, అందుకు పొట్టి శ్రీరాములు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఉద్బోధించారు. తెలుగు మాట్లాడే ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రం చారిత్రక అవసరమని భావించడమే కాక దాని సాధన కోసం ఆయన చేసిన ఒంటరి పోరాటం హృదయాలను ద్రవించివేస్తుందన్నారు. మద్రాసు లోని బులుసు సాంబ మూర్తి గారింట్లో 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి చివరకు అసువులు బాసిన పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావానికి చేసిన త్యాగం తరతరాలు గుర్తుంచుకోవాలన్నారు. ఆయన మరణం వృధా కాలేదని, నేడు తెలుగు జాతిగా మనమందరం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందటానికి ప్రధాన కారణం పొట్టి శ్రీరాములు గారి ఆత్మ త్యాగమేనని, అటువంటి ధీరోదాత్తత కలిగిన నాయకులు చాలా అరుదుగా జన్మిస్తారని, వారి పోరాటాన్ని పాఠాలుగా భావించి, వారి అడుగుజాడల్లో నడవటం ద్వారా విద్యార్థి లోకం జాతి అభివృద్ధికి కలసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోధన మరియు బోధనేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విధ్యారంగానికి బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గించడం సరికాదు: ఎపిటిఎఫ్




గుంటూరు:- రాష్ట్ర ప్రభుత్వం2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అదనపు నిధులు కేటాయించలేదనీ ,బడ్జెట్ లో33% విద్యారంగానికి కేటాయుంచవలసిన అవసరం ఉన్నదనీ,ప్రయోగశాలు,డిజిటల్ రూములు,వర్చువల్ రూములు అదనముగా కేటాయించి, శాస్త్ర, సాంకేతిక రంగాలలో పురోభివృద్ధి సాదించే విధంగా ,ఆదిశలో బడ్జెట్ కేటాయింపులు ఉండాలనీ ఎపిటిఎఫ్ (1938)రాష్ట్ర అధ్యక్ష, ప్రదాన కార్యదర్శి శ్రీ హృదయ రాజు ,శ్రీ చిరంజీవి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీ కట్టెబోయిన నర్సిసింహారావు, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శ్రీ విజయానంద్, అధ్యక్షుడు శ్రీ గోవిందు వెళాంగణిరాజు గుంటూరు జిల్లా ప్రదాన కార్యదర్శి మేకల సుబ్బారావు ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## గ్రంథాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుక



నరసాపురం, మార్చి 16 (ప్రజాపాలన ప్రతినిధి) :అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను గురువారం పట్టణంలోని ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. గ్రేడ్ వన్ గ్రంథాలయ అధికారిణి కే.జే.ఎస్.ఎల్ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త ఆర్.వి సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16 న జన్మించారని ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలు అర్పించి అమరజీవి అయిన మహాపురుషుడని తెలిపారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడై మహాత్మాగాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనొద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడని ఆయన 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించారని విద్యార్థులకు వివరించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు తో పాటు మన జాతీయ నాయకుల జీవిత చరిత్రలు గ్రంథాలయములో అందరికీ అందుబాటులో ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గ్రంథాలయానికి శాస్త్రవేత్త సుబ్బారావు చేసిన సేవలను కొనియాడుతూ గ్రంథాలయ పాఠకులు ఆయనకు చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు కొండవీటి వెంకటేశ్, జీవన్ కుమార్, సుధీర్ మోహన్, సూర్యం బాబు, సురేష్, శ్రీనివాస్ మున్సిపల్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కలెక్టర్ శుక్లా సమక్షంలో పొట్టి శ్రీరాములు జయంతి మహోత్సవం



అమలాపురం మార్చి16. ప్రజాపాలన ప్రతినిధి: అంబేద్కర్ కోనసీమ జిల్లా గురువారం స్థానిక కలెక్టరేట్ నందు అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు అలంకరించి పుష్ప గుచ్చాలతో నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి అమరజీవి అయిన పొట్టి శ్రీరాములు మహాపురుషుడని, భాషా ప్రయుక్త రాష్ట్రాలు, ఏర్పాటుకు నాంది పలికారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమర జీవి పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న నెల్లూరు జిల్లా పడమటిపాలెం లో జన్మించారని, జాతిపిత మహా త్మా గాంధీ స్థాపించిన సబర్మతి ఆశ్రమంలో శ్రీరాములు సేవ చరిత్రాత్మ కమైనదన్నారు. ప్రేమ, వినయం, సేవ, నిస్వార్ధతలు మూర్తీభవించిన వ్యక్తి శ్రీరాములు అన్నారు. మద్రాసు రాజధానిగా వుండే ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం భారతదేశ స్వాతం త్ర్యం కోసం మండుటెండల్లో కాళ్ళకి చెప్పులు లేకుండా, నెత్తిన గొడుగు లేకుండా జాతీయోద్యమంలో పాల్గొన్న వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అన్నారు. పట్టుమని పదిమంది పొట్టిశ్రీరాములు వంటి మహా వ్యక్తులు ఉంటే మన దేశ స్వాతం త్ర్యం ఒక్క సంవత్సరంలోనే తెచ్చిపెట్టగలనని ఆనాడు జాతిపిత మహాత్మ గాంధీ భావించారని తెలిపారు. దేశ భాషల సమున్నతికి ఆత్మబలిదానం గావించిన త్యాగ మూర్తి అన్నారు. ఆయన జీవిత లక్ష్యాన్ని దేశ సేవకే కేటాయించి దేశ స్వాతంత్రం కోసం భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు కోసం త్రికరణ శుద్ధిగా పనిచేశారన్నారు. నెల్లూరు లోని వేణుగోపాల స్వామి ఆలయం లో హరిజనుల ప్రవేశం కొరకు నిరాహార దీక్ష చేసి విజయం సాధిం చారన్నారు అదేవిధంగా హరిజనో ద్యమం, సామాజిక సంస్కరణ కోసం పోరాటాలు, నిరాహార దీక్షలు చేశారన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ పోరాటాలలో జైలు శిక్షలు కూడా అనుభవించారన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అమరజీవి పొట్టి శ్రీరాములు కారణభూతుడై ఆంధ్రుల చిరకాల వాంఛను తీర్చి అమరజీవిగా నిలిచాడన్నారు. చెన్నైలోని బులుసు సాంబమూర్తి గారి ఇంటిలో 1952 అక్టోబర్ 19వ తేదీన నిరాహార దీక్షకు దిగి 1952 డిసెంబర్ 15న కన్నుమూసారని అప్పటి ప్రధాని నెహ్రూ ఆంధ్రుల చిరకాల వాంఛను నెరవేర్చి పొట్టి శ్రీరాములు ఆత్మను శాంతింప చేశారన్నారు గాందేయ వాదిగా శ్రీరాములు దేశ స్వాతంత్ర్యం మరియు ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణాలను పణంగా పెట్టి అమరజీవిగా నిలిచాడన్నారు. ఈ మహనీయుని జ్ఞాపకార్థం రాష్ట్రప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం స్థాపించిందన్నారు.నెల్లూరు జిల్లా పేరును 2005 లో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూ రు జిల్లాగా మార్చారన్నారు. అమర జీవి పొట్టి శ్రీరాములు గారి గౌరవా ర్థం తపాల శాఖ వారు ఒక ప్రత్యేక తపాల బిళ్ళను కూడా విడుదల చేసారన్నారన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర, జిల్లా రెవెన్యూ అధికారి సి హెచ్ సత్తిబాబు, కలెక్టరేట్ పరిపాలనాధికారి కాశీ విశ్వేశ్వర రావు సిపిఓ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవరత్నాలతో పేదలకు భవనాలు: జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా




అమలాపురం మార్చి16 ప్రజాపాలన ప్రతినిధి. :అంబేద్కర్ కోనసీమ జిల్లా గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె ఎస్ జవహర్ రెడ్డి అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ జిల్లాల కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లు తో నిర్వహించారు.ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం మెరుగైన పురోగతికి ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సంబంధిత అధికారులను ఆదేశించారు. వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష రిసర్వే, జాతీయ రహదారులకు భూసేకరణ నివేశన స్థలాల కేటాయింపు, వేసవి త్రాగునీటి కార్యాచరణ పై సన్నద్ధత గృహ నిర్మాణాలు, జాతీయ గ్రామీణ ఉపాధి పథకం అమలు, స్వామిత్వ సర్వే, జగనన్న స్వచ్ఛ సంకల్పం, జల జీవన్ మిషన్, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు జాబ్ మేళాల నిర్వహణ ఇత్యాది అంశాల పురోగతిపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వర్కింగ్ సీజన్లో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు మరియు ఉగాది నాటికి గృహ నిర్మాణ లక్ష్యాలు చేరు కోవాలని ఆదేశించారు. 90 రోజుల కాలవ్యవధిలో నివేశన స్థలాలు కేటాయించాలని స్వామిత్వ సర్వే ద్వారా గ్రామ కంఠాల సర్వే ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టి హక్కుపత్రా లు పంపిణీ చేయాలన్నారు. నరేగా ద్వారా పనిని కోరుకున్న వేతన జీవులకు పనులు కల్పిస్తూ సరాసరి వేతనాలను పొందే విధంగా ప్రోత్స హించాలన్నారు. అమృత్ సరోవర్ పథకం ద్వారా పంటలు, తాగునీటి చెరువుల అభివృద్ధికి అధిక ప్రాధా న్యత ఇవ్వాలన్నారు. సచివాలయ ఆర్ బి కే వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం ద్వారా గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్ర మాలు చేపట్టి గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. కమ్యూ నిటీ శానిటరీ కాంప్లెక్స్ లు గ్రామ సచివాలయాలలో నిర్మించాలని ఆదేశించారు. పరిశ్రమలు సేవా రంగాల సమన్వయంతో నిరుద్యోగ యువతికి ఉద్యోగ ఉపాధి అవకా శాలు మెరుగుపరిచేందుకు శిక్షణా తరగతులు జాబ్ మేళాలు ఎక్కువగా నిర్వహించి కంపెనీల సహకారంతో పరిశ్రమలు సేవా రంగాలలో నిరుద్యోగ యువత ప్రగతి కోసం మెరుగైన చర్యలు చేపట్టి ఉద్యోగ అవకా శాలు కల్పించాలన్నారు. జల జీవన్ మిషన్ ద్వారా త్రాగునీటి వసతుల కొరకు పటిష్టమైన చర్యలు చేపట్టి మిషన్ ఉద్దేశ్యాల మేరకు ప్రతి ఇంటికి కుళాయి కనక్షన్ ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, సీపీఓ వెంకటేశ్వర్లు, గృహ నిర్మాణ సంస్థ పిడి ఎం బాబురావు, ఆర్డబ్ల్యూఎస్ పంచాయితి రాజ్, ఎస్ ఈ.లు కృష్ణారెడ్డి, చంటిబాబు, డి సి హెచ్ ఎస్ పద్మశ్రీ రాణి, డ్వామా పీడీ ఎస్ మధుసూదన్, వివిధ శాఖల కు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు అందరం నిరంతరం కృషి చేయాలి: పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి



పల్నాడు జిల్లా., నరసరావుపేట. మార్చి 16 (ప్రజాపాలన ప్రతినిధి,): పొట్టి శ్రీరాములు త్యాగం వెలకట్టలేనిదని పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ అన్నారు.అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతిని ఘనంగా నిర్వహించిన పల్నాడు జిల్లా పోలీసులు.ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి,ఆత్మార్పణ చేసిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీ రాములు అని కొనియాడిన పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ . గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు సమర్పించిన జిల్లా ఎస్పీ ,ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది.ఈ సందర్భంగా ఎస్పీ రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల అవకశ్యతను చాటిచెప్పిన భవదీయుడు.మహాత్మాగాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు.శ్రీరాములు వంటి కార్యదీక్షాపరులు పదిమంది ఉంటే ఒక్క సంవత్సరంలోనే స్వతంత్రం సాధించవచ్చునని గాంధీజీ అన్నమాటలు శ్రీరాములు అకుంఠిత దీక్షను,పట్టుదలను వ్యక్తం చేస్తున్నాయి. ఆయన ఆంధ్రుల చిరకాల స్వప్నమైన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు ప్రాణత్యాగానికి పూనుకుని,ఆయన అమరుడైనాడు.ఆయన త్యాగం వెలకట్టలేనిది. ఇటువంటి మహోన్నత వ్యక్తుల, కార్యసాధకుల అడుగు జాడల్లో నడుస్తూ,మనమందరం వారి ఆశయాల సాధనకు నిరంతరం కృషి చేయాలని ఆశిస్తున్నాను. ఈ సందర్భంగా పొట్టి.శ్రీరాములు చిత్రపటానికి నరసరావుపేట డిఎస్పీ విజయ భాస్కర రావు ,ఏఆర్ డిఎస్పీ చిన్ని కృష్ణ ,సీఐలు భక్త వత్సల రెడ్డి ,అశోక్ కుమార్ ,ఆరై రవి కిరణ్ ,ఎస్సైలు పుష్ప గుచ్చాలతో నివాళులర్పించినారు.

## ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు





కారంపూడి..మార్చ్16...ప్రజాపాలన... ప్రతినిధి...: పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య నాయకులు మాట్లాడుతూ పొట్టు శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేశారని ఆయన ఆశయాలకు అనుగుణంగా అందరూ కృషి చేయాలిఅనీ వారుఅన్నారు ఆయన కృషి వల్ల ఆంధ్ర రాష్ట్రం ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి ప్రస్తుతం ప్రగతి పథంలో పయనిస్తుందని అని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంగం మరియు ఆర్యవైశ్య యువజన సంగం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి



ప్రజా పాలన, విస్సన్న పేట ప్రతినిధి విస్సన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పి.ఎం .వనజాక్షి మాట్లాడుతూ పొట్టి శ్రీరాముల ఆశయాలను నెరవేర్చటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో. సర్పంచ్ సాధుపాటి నాగ మల్లేశ్వరి, ఉప సర్పంచ్ మందపాటి సత్యనారాయణ రెడ్డి , పట్టణ వైసీపీ అధ్యక్షులు ఎన్ .వి కుటుంబరావు, వార్డ్ మెంబర్ పిల్లి రాజేష్, వైసిపి నాయకులు సాదుపాటి కోటేశ్వరరావు, గ్రామ కార్యదర్శి బి.ఎస్.ఎస్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లూరు హైస్కూల్లో శ్రీరాములు 122 వ జయంతి వేడుకలు




కాకినాడ జిల్లా, గండేపల్లి మండలం తాళ్లూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో గురువారం పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జి వెంకటేశ్వరరావు( జి.వి.ఆర్) ఆధ్వర్యంలో లో పొట్టి శ్రీరాములు122వ జయంతి సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు గారు 1901 మార్చి 16న మద్రాస్ నగరంలో జన్మించారు అని చిరస్మరణీయుడని ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించిన మహా పురుషుడు అన్ని ఆయన కొనియాడారు ఈయన తుది శ్వాస విడిచే వరకు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కొరకు పోరాడిన మహాయోధుడు అని ఈయన 1952 డిసెంబరు 15 తుది శ్వాస విడిచారు అన్నారు సోషల్ మాస్టర్ మహేష్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు లాంటివాళ్ళు పదిమంది ఉంటే దేశానికి ఒక్క సంవత్సరంలోనే స్వతంత్రం తెచ్చేవాడినని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహిని, శ్రీవాణి, దీనరత్నం, రమాదేవి, ఏ సత్యనారాయణ (ఏఎస్ఎన్), రాంబాబు, మహేష్, పిఈటి సత్యనారాయణ, శ్రీనివాసు, తెలుగు శ్రీనివాసు, శాంతి కుమారి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చిట్ట అడివిని తలపిస్తున్న ఇందిరమ్మ మోడల్ కాలనీ

### కాలనీ వాసులు మోర పై స్పందించిన ఎం పి పి, పంచాయతీ

గోకవరం ప్రలపాలన్ మార్చ్ 16 :అది పొలం కాదు... జన సంసారం లేని ప్రదేశము కాదు... చిట్ట అడివిని తలపిస్తున్న ఇందిరమ్మ మోడల్ కాలనీ...ఇది ఎక్కడో మారుమూల గ్రామం అనుకుంటే పొరపాటే... మండల కేంద్రమైన గోకవరం మేజర్ పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ మోడల్ (ఎలకల దిబ్బ) కాలనీ తుప్పలతో దర్శనం ఇస్తుంది. ఈ విషయం కాలనీ వాసులు ఎంపీపీ సుంకర శ్రీవల్లి, నాయకులు సుంకర వీరబాబుకు మోర పెట్టుకున్నారు. వెంటనే స్పందించి ఆ తుప్పలను తొలగింపు కు 20మంది ఉపాధి హామీ కూలీలను పంపించగా అదంతా బురదగా ఉంది చేయలేం అని కూలీలు వెనుదిరగడంతో ఈ విషయాన్ని పంచాయతీ ఈ ఓ కి, ప్రెసిడెంట్ కి తెలియజేయడంతో వెంటనే స్పందించి జెసిబి మిషన్ తో తుప్పలను తొలగింపు చేయిస్తానని హామీ ఇచ్చారన్నారు. తుప్పలను తొలగించిన తర్వాత మండల పరిషత్ నిధులతో గ్రావెల్ రోడ్డు వేస్తానని, తరువాత సిమెంట్ రోడ్ వేస్తానని కాలనీ వాసులు లకు ఎంపీపీ సుంకర శ్రీవల్లి, నాయకులు సుంకర వీరబాబు హామీ ఇచ్చారు.

# అంతర రాష్ట్ర చైన్ స్నాచింగ్ ముఠా అరెస్ట్.. ఆట కట్టించిన నందిగామ పోలీసులు





నందిగామ మార్చ్ 16 ప్రజా పాలన ప్రతినిధి వరుస దొంగతనాలతో బెంబేలెత్తిస్తున్న నేరస్తులను చాకచక్యంగా నందిగామ పోలీసులు ఆట కట్టించారు వివ రాల్లోకి వెళ్తే సబ్ డివిజన్ పరిధిలో ఎక్కువ చైన్ స్నాచింగ్ లు జరుగుతున్నట్లు వచ్చిన పిర్యాదుల నే పధ్యంలో రూరల్ డి.సి.పి. మేరి ప్రశాంతి ఐ.పి.ఎస్ సూచనలతో ఏ.సి.పి జి.నాగేశ్వర రెడ్డి సారధ్యంలో నందిగామ సీఐ కె.సతీష్ ఆధ్వర్యంలో ఎస్.ఐ.లు పి.సురేష్, ఎం. పండుదొర వారి సిబ్బందితో కలసి ప్ర త్యేక బృందాలుగా ఏర్పడి సాంకేతిక పరిజ్ఞానంతో నం దిగామ చుట్టు ప్రక్కల ప్రాంతాలలో పటిష్టమైన ని ఘా ఏర్పాటు చేయడం జరిగింది.రాబడిన పక్క స మాచారం మేరకు నందిగామ గ్రామ శివారులోఎన్.హె చ్ 65 రోడ్డు లో జంక్షన్ వద్ద నలుగురు వ్యక్తులను అ దుపు లోకి తీసుకొని విచారించి వారి వద్ద నుండి మొ త్తం సుమారు 34 లక్షల విలువైన 580 గ్రాముల బం గారు ఆభరణాలు (చోరీ సొత్తు)ను మరియు రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని నిందితులను అ దుపులోకి తీసుకోవడం జరిగింది. నిందితులు ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలంకు చెందిన గొర్రె శ్రీనివాస్ ఏ శ్రీను (22 సం.),2. అన్నపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన చల్లా వెంకటేశ్వర్లు ఏ వెంకటేష్ఏ నాని, ( 26 సం.) 3.సుక్రవరపుపేటకు చెందిన కొనగాళ్ళ గణేష్ (19 సం.) 4.భద్రాచలంకు చెందిన దేవనబోయిన మహేష్ ఏ బాతు ( 26 సం.) గుర్తించారు. ఈ నేపథ్యంలో డిసిపి మేరీ ప్రశాంతి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గొర్రె శ్రీని వాస్ ఏ శ్రీను ఏడవ తరగతి వరకు చదువుకుని తరు వాత క్యాటరింగ్ పనులుచేసుకుంటూఉండేవాడు. ఈ క్రమంలో జల్సాలకు అలవాటు పడి సంపాదించిన డబ్బులు జల్సాలకు సరిపోక ఏవిధంగానైనా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉ ద్దేశ్యంతో, తన సమీప బంధువైన చల్లా వెంక టేశ్వర్లు తో కలిసి రాత్రి సమయంలో తాళం వేసి వున్న ఇంటిలో దొంగతనం చేసి వచ్చిన డబ్బులతో జల్సాలు చేసుకున్నారు. అనంతరం వీరు ఇద్దరు అతి సులువుగా డబ్బులు సంపాదించడానికి ఒంటరిగా వెళు తున్న మహిళలను లక్ష్యంగా చేసుకుని వారిని వెంబడించి వారి మెడలోని బంగారు ఆభరణాలను లాక్కు పోయి (చైన్ స్నాచింగ్) వాటిని అమ్ముకుని జల్సాలు చేద్దాం అని నిర్ణయించుకుని వీరి సమీప బంధువులు అయిన కొనగాళ్ళ గణేష్ మరియు దేవనబోయిన మహేష్ లకు పూర్తి వివరాలను తెలియజేసి అందరూ కలిసి జల్సాలను చేయడానికి చైన్ స్నాచింగ్ లు చేయాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నదే తడ వుగా 2022 అక్టోబర్ నెలలో శ్రీనివాస్ మరియు వెంక టేష్ లు బైక్ పై వెళుతున్న సమయంలో ఖమ్మం జిల్లా బూర్గం పాడు సమీపంలో ఒంటరిగా వున్న మహిళ ను గమనించి దగ్గరగా వెళ్లి ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కొని వెళ్ళిపొయినారు.

ఈ విధంగా వీరు మరియు వీరి బంధువులయిన గణేష్ మరియు మహేష్ లతో కలిసి ఆరు నెలల కాలంలో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా రాష్ట్రంలలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధులలో ఒంటరిగా వున్న మహిళల మెడలలో మొత్తం 16 చైన్ స్నాచింగ్ లు చేసారు. స్నాచింగ్ చేసిన కొన్ని బంగారు ఆభరణాలను వేరు వేరు ప్రదే శాలలో తాకట్టు పెట్టి వచ్చిన డబ్బులతో జల్సాలు చే శారు. ఈ రోజు వారి వద్ద వున్న బంగారు ఆభరణాల ను విజయవాడ లో అమ్మి వచ్చిన డబ్బులతో జల్సా లు చేద్దాం అన్న ఉద్దేశంతో వారి యొక్క రెండూ ద్విచ క్ర వాహనాల పై బయలు దేరి వచ్చిన సమయంలో నందిగామ పోలీసులకు రాబడిన పక్కా సమాచారం మేరకు నందిగామ గ్రామ శివారులో ఎన్ హెచ్65 రో డ్డు లో వైజంక్షన్ వద్ద నలుగురుని అదుపులోనికి తీ సుకుని విచారించి వారి వద్ద నుండి సుమారు 580 గ్రాముల బంగారు ఆభరణాలు మరియు రెండు ద్విచ క్ర వాహనాలు మొత్తం సుమారు 34 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాదీనం చేసుకుని నిందితులను అ దుపులోకి తీసుకోవడం జరిగిందని ఆమె వివరించా రు. ఈ చైన్ స్నాచింగ్ చేసిన నిందుతులను పట్టుకోవ డంలో కీలక పాత్ర పోషించిన నందిగామ ఏ.సి.పి జి. నాగేశ్వర రెడ్డి,నందిగామ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె. సతీష్, నందిగామ ఎస్ఐలు పి.సురేష్, ఎం. పండు దొర, హెడ్ కానిస్టేబుల్ ఎస్.తిరుపతిరావు, కానిస్టే బు ల్స్ ఎన్. సంతోష్, బి.పూర్ణచంద్ర రావు లను విజయ వాడ పోలీస్ కమిషనర్ క్రాంతి రానా టాటా అభినం దించి రివార్డు లు అందజేశారు.

## గుండెపోటుతో నైట్ వాచ్ మ్యాన్ ధర్మయ్య మృతి



శ్రీకాలహస్తి ప్రజాపాలనన్యూస్ :శివాలయం లో నైట్ వాచ్ మ్యాన్ గా పనిచేస్తున్న ధర్మయ్య (52) గుండెపోటుతో మృతి చెందారు. వివరాలిలా వున్నాయి.శ్రీకాళహస్తి పట్టణంలో నాగాలమ్మ వీధికి చెందిన వడ్డీ సామాజిక వర్గంకు చెందిన ధర్మయ్య (52)అనే వ్యక్తి నిరుపేద కుటుంబ పూట కూడా గడవడంలేదని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి వైసీపీ కార్యాలయంకు వెళ్ళి తెలిపారు.దీంతో ఎమ్మెల్యే ఆర్థిక సహాయం చేసి గుడిలో నైట్ వాచ్మెన్ గా,ఆయన భార్య పనోరమకు పారిశుద్ధ్య విభాగంలో పని కల్పించారు. గత ఐదు మాసాలుగా ఉద్యోగం చేస్తూ గురువారం ఉదయం 9 గంటలకి గుండెపోటుతో ధర్మయ్య మరణించారు.ఈ విషయం వైసీపీ నాయకులు వైసీపీ కార్యాలయంకు తెలియజేశారు. స్పందిచిన ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది పనోరమకు పారిశుధ్య విభాగానికి చెందిన ప్రతినిధులు ద్వారా 20 వేల రూపాయలను ఆర్థిక సాయం చేయించారు.ఈ ఆర్థిక సహాయంతో ధర్మయ్య దహన క్రియలకు చేయాలని సూచించారు.దీంతో పనోరమ పారిశుద్ధ్య విభాగం వారు చేసిన ఆర్థిక సహాయానికి,మృతుని కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి, పారిశుద్ధ్య సంస్థకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే వారికి పని కల్పించి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కుటుంబం చల్లగా ఉండాలని ధర్మయ్య కుటుంబ సభ్యులు దీవించారు.

## వేదాంత సంస్థ ద్వారా జిల్లా యంత్రాంగానికి 5 కోట్లు కలెక్టర్ హిమాన్షు అందించిన మేనేజర్, వి. సతీష్ రెడ్డి



అమలాపురం మార్చి16 ప్రజాపాలన ప్రతినిధి. :అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కు వేదాంత సంస్థ ద్వారా జిల్లా యంత్రాంగానికి 5 కోట్లు మేనేజర్, వి. సతీష్ రెడ్డి గురువారం అందించారు.కార్పొరేట్ సామాజిక బాధ్యత సి ఎస్ ఆర్ క్రింద మౌలిక సదుపాయాల అభివృద్ధి కొరకు ఏడాదికి రూ. 5 కోట్లు జిల్లా యంత్రాంగానికి అందించడం జరు గుతుందని వేదాంత సంస్థ మేనేజర్. వి సతీష్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుత సంవత్సరంలో చిట్టచివరిగా రూ.3 కోట్ల విలువైన చెక్కును గురువారం ఆయన స్థానిక జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ చాంబర్ నందు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా వారికి అందించారు. ఈ సందర్భంగా వేదాంత మేనేజర్ మాట్లాడుతూ నిరంతర నిబద్ధతలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మరియు అమలాపురం మం డలాల్లో సంస్థ చేపట్టిన కార్య కలాపాలకు గాను ఈ ప్రతి ఏడాది ఐదు కోట్లు రూపాయలు మేర నిధులు సిఎస్ఆర్ క్రింద సమ కూర్చడం జరుగుతోందన్నారు. ఇవే కాకుండా మరో కోటి రూపాయలు వేదాంత సంస్థ మౌలిక వసతుల కల్పనకు స్థానిక కమ్యూనిటీ అభివృద్ధి కోసం వెచ్చించడం జరుగుతోందన్నారు. ఎస్. యానాం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికై 50 లక్షల రూపాయల మేర నిధులు వెచ్చించడం జరిగిం దని తెలిపారు. తాగునీటి వసతులు మెరుగుపరిచేందుకై 13 ఓవర్ హెడ్ ట్యాంకులు సంస్థ సిఎస్సార్ నిధుల తో నిర్మించిందన్నారు. కార్యక లాపాలు నిర్వహించుచున్న ప్రాంతాలలో కమ్యూనిటీ అభివృద్ధి కోసం చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు.

## దళితుల కోసం అణగారిన వర్గాల కోసం పొట్టి శ్రీరాములు ఎన్నో పోరాటాలు చేశారు: టిడిపి నేతలు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 16 (ప్రజాపాలన ప్రతినిధి,)పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు గారి 122 జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం. దారు నాయక్, కార్యదర్శి నల్లపాటి రాము, హెచ్.ఆర్.డి సభ్యులు వల్లెపు నాగేశ్వరరావు, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు, కార్యదర్శి గుర్రం నాగపూర్ణ చంద్రరావు, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి మన్నాన్ షరీఫ్, రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి అత్తులూరి సుబ్బారావు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి రఫీ, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, కార్యనిర్వాహక కార్యదర్శి కోసూరి వీరరాఘవులు, సీనియర నాయకులు మాజేటి వెంకటేష్, ఐ టిడిపి నియోజకవర్గ అధ్యక్షులు అడుసుమిల్లి అప్పారావు, శ్రీరామినేని ప్రసాద్, రావూరి కొండలు, వరప్రసాద్, కృష్ణ, శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో ఆంధ్రులు మద్రాశీలుగా పిలవబడేవారని, అటువంటి పరిస్థితుల్లో పొట్టి శ్రీరాములు తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చారని, ఆ గుర్తింపు సామాన్యంగా రాలేదని ఆయన ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పిస్తే వచ్చిందని గుర్తు చేసుకున్నారు. ఆయన పోరాటం చేసింది కులమతాల కోసం కాదని సమాజం కోసమని ఆయన జీవితం నుంచి గ్రహించవచ్చున్నారు. పొట్టి శ్రీరాములు మహాత్మా గాంధీకి అత్యంత ప్రియమైన శిష్యుడని, ఆయనతో కలిసి ఉప్పు సత్యాగ్రహం క్విట్ ఇండియా మూమెంట్లలో పాల్గొన్నారని, స్వాతంత్ర సమరంలో భాగంగా జైలు శిక్ష అనుభవించారని అన్నారు. నెల్లూరులో పొట్టి శ్రీరాములు కులమతాలకతీతంగా ప్రతి ఒక్కరి ఇంట్లో భోజనం చేసేవారని, దళితుల కోసం అనగారిన వర్గాల కోసం ఎన్నో పోరాటాలు చేశారని, మూలపేటలోని వేణుగోపాలస్వామి దేవస్థానంలోకి గిరిజనులను అనుమతించాలని ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని తెలిపారు. దైవత్వం కులమతాలకతీతంగా ఉండాలని గిరిజనులను దేవస్థానంలోకి అనుమతించే వరకు ఆయన పోరాటాన్ని ఆపలేదని, అంతే కాక దళితులకు ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేసి వారికి సమస్యలు పరిష్కరించాలని ఆమరణ నిరాహార దీక్ష చేశారని తెలిపారు.అందరూ కలిసి ఉంటేనే సమాజం అవుతుందని ప్రతి ఒక్కరితో కలిసి నడవాలన్న, సమానమైన గౌరవం కల్పించాలన్న ఆలోచనలు పొట్టి శ్రీరాములు జీవితం నుంచి గ్రహించవచ్చని అన్నారు.

## మద్యం ఏరులై పారుతోంది.. దాహం కేకలు మీకు వినపడటం లేదా..: మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ మార్చ్ 16 ప్రజాపాలనప్రతినిధిపట్టణంలో రమణ కాలనీ నందు గురువారం నాడు గత 25 రో జులుగా త్రాగునీరు లేక అల్లాడుతున్న ప్రజల ఇబ్బం దులను వెంటనే పరిష్కరించాలంటూ స్థానిక మహిళ లు,పట్టణ తెదేపా కౌన్సిలర్లు, మహిళ నేతలు, తెదేపా నేతలతో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వాటర్ ట్యాంక్ వద్ద నిరసన తెలియ జేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచినీళ్లు మహా ప్రభో అని ప్రజ లు దాహార్తి కేకలు పెడుతున్నారన్నారువేసవిలో కావా ల్సింది విశాలమయిన రోడ్లు కాదు నీడనిచ్చే చెట్లు, దాహం తీర్చే నీరన్నారుగతంలో తెలుగుదేశం ప్రభు త్వ హయాంలో నందిగామలో ఇంటింటికీ కుళాయి ఇవ్వాలని చాలా ప్రతిష్టాత్మకంగా 90 కోట్ల ప్రాజెక్ట్ తీ సుకువచ్చాంమన్నారుఆ ప్రాజెక్ట్ ను రివర్స్ టెండరింగ్ పేరుతో 4 ఏళ్ల నుండి కనీసం కోటి రూపాయల పని కూడా చేయలేదన్నారుమునేటి స్కీమ్ గతంలో రెండు సార్లు మరమత్తులు చేయిస్తాం అని ప్రభుత్వ సొమ్ము అడ్డగోలుగా దోచుకున్నారన్నారుఅభివృద్ధికి తెలుగు దేశం ఎప్పుడూ వ్యతిరేకం కాదు ప్రజల మౌళిక సదు పాయాలు కనీస అవసరాలు ముఖ్యం ఇప్పటికయి నా ప్రజల దాహార్తి కేకలు విని వాళ్ళకి మంచినీరు ఇ వ్వాలని ఆమె డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా ద్వారా దేశ సైనిక సహాయ నిధి రూ.48 వేల విరాళం అందజేత



నందిగామ మార్చ్ 16 ప్రజాపాలన ప్రతినిధి నగర పం చాయతీ పరిధిలోని మెప్మా ద్వారా భారతదేశ సైనిక సహాయనిధికి రూ. 48 వేల విరాళాన్ని చెక్కు రూపం లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహ న్ రావు చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ వారికి మెప్మా సిబ్బంది పంపించారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మె ప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ మార్చి 16 ప్రజాపాలన ప్రతినిధి పొట్టి: శ్రీ రాములు జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని గాంధీ సెంటర్ కూడలి వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్ర హానికి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పూలమా లలు వేసి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్యాగానికి ప్రతిరూపం పొట్టి శ్రీ రాములని ఆయన ద్వారానే ఆంధ్ర రాష్ట్రం సిద్ధించిం దని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## పాత మునేటీ స్కీమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ మార్చ్ 16 ప్రజాపాలన ప్రతినిధి పట్టణం లోని మునేటి తీరంలో నగర పంచాయతీ నిధులు రూ. 13 లక్షల అంచనా వ్యయంతో పునరుద్ధరించిన పాత మునేటి స్కీమ్ ను శాసనసభ్యులు డాక్టర్ మొం డితోక జగన్ మోహన్ రావు గురువారం అధికారుల తో కలిసి ప్రారంభించారు అనంతరం తాగునీటి సరఫ రాకు చేపడుతున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నందిగామలో తాగునీటి సరఫరాలో ఇటువంటి అవంతరాలు కలగకుండా అన్ని చర్యలు చేపడు తు న్నామని, రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొ ని తాగునీటి సరఫరాకు ప్రత్యేక ప్రణాళికలు రూపొం దిస్తున్నామన్నారు, రోడ్ల విస్తీరణ పనులలో కొన్ని పైప్ లైన్ల లో లీకేజీలు ఏర్పడి దెబ్బ తినటం వల్ల తాగునీటి సరఫరాకు అవంతరాలు ఏర్పడ్డాయని, వాటిని త్వరి తగతిన పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు చేపట్టారన్నారు, అదేవిధంగా 20 వార్డులలో అవసర మైన ప్రతి చోటుకు ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సర ఫరా చేస్తున్నామని తెలిపారు, గతంలో వచ్చిన వరద ల కారణంగా పాత మునేటీ స్కీం దెబ్బతినడంతో మ ళ్లీ దానికి ప్రత్యేక నిధులు కేటాయించి పునరుద్ధరించ డం జరిగిందని చెప్పారు, అదేవిధంగా నగర పంచా యతీ పరిధిలో ఏ ఏ వార్డులలో ఏ సమయానికి తా గునీటిని విడుదల చేయబోతున్నామో ప్రజలకు తెలి సేలా సమాచార వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామ న్నా రు, తాగునీటి సరఫరా పై కొన్ని ప్రతిపక్షాలు ఉద్దే శపూర్వకంగా బురద చల్లే విధంగా విష ప్రచారాలు చేపడుతున్నాయని నిజానిజాలు ప్రజలకు తెలుసని చెప్పారుఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, నగర పంచాయతీ కమిషనర్ డా క్టర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్య క్షులు దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు పా కాలపాటి కిరణ్, యాకుబ్ అలీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ సాంబశివరావు, కో ఆప్షన్ సభ్యులు దాసు, నాయకులు చిరుమామిళ్ల చిన్ని తది తరులు పాల్గొన్నారు ..

## అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతి



బాపట్ల జిల్లా ప్రజా పాలన మార్చి. 16. బాపట్ల పట్టణంలోని పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల లో వున్న పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూల మాలలతో నివాళి అర్పించిన అనంతరం ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ సిద్దార్థ మాట్లాడుతూ ప్రత్యేక భాషా ప్రయుక్త రాష్ట్రాల కొరకు, ముఖ్యంగా తెలుగువారి కోసం ప్రత్యేక రాష్ట్రం కొరకు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసిన మహనీయుని స్మరించుకోవడం మనందరి బాధ్యత గా భావించాలిఅని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం. కోటేశ్వరావు ఏరియా హాస్పిటల్ డాక్టర్లు, నర్సింగ్ సూపర్నెంట్, సానిటరీ సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములుకు వాసవి క్లబ్ నివాళులు



నరసాపురం, మార్చి 16 (ప్రజాపాలన ప్రతినిధి) :అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా వాసవి క్లబ్ గోల్డ్, నరసాపురం వారి ఆధ్వర్యంలో గురువారం పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి గోల్డ్ క్లబ్ సభ్యులు స్థానిక స్వరాజరామం వీధిలోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములని ఆయన త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గోల్డ్ అధ్యక్షుడు శిరం శ్రీనివాస్, కార్యదర్శి తట్టవర్తి నరసింహారావు, కోశాధికారి సలాది శ్రీనివాసరావు, పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ తటవర్తి మాణిక్యాలరావు, సమయమంతుల సర్వేశ్వరరావు, ఎస్ ఆదినారాయణ, ఎస్ సుబ్బారావు, డి శ్యాం సుందరం, ఎస్ సూర్యనారాయణ, ఎస్ గోపి పాల్గొన్నారు.

## విష జ్వరాలతో అల్లాడుతున్న గ్రామ ప్రజలు



శ్రీకాలహస్తి. ప్రజాపాలన న్యూస్ తొట్టంబేడు ...ఆరోగ్య కేంద్రం అధికారులు రూటే వేరు గా వ్యవహరిస్తున్నారు. గత కొద్ది రోజుల క్రితం విషజ్వరాల తో అల్లాడుతున్న ప్రజలు..పట్టించుకోని అధికారులు అనే శీర్షికన పలు వార్తా పత్రికలలో ప్రచురించబడింది. వెంటనే అధికారులు తూతూ మంత్రంగా మెడికల్ క్యాంపు పెట్టి ఆ గ్రామంలో జ్వరాలే లేవని చేతులు దులుపుకున్నారు. ఇదంతా ఎక్కడో కాదు..తొట్టంబేడు మండలం పొయ్య పంచాయతి యస్ ని కాలనీలోని దుస్థితి..అధికారుల తీరుపై ఆ గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్న పిల్లల దగ్గర నుండి పెద్దల వరకు జ్వరాలతో అల్లాడుతుంటే అధికారులు ఏమి లేవని చెప్పడం విడ్డూరంగా ఉందని అంటూన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారిని వివరణ కోరగా... పరిసరాలు పరిశుభ్రత మన బాధ్యత అని ఇంటి చుట్టూ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంవల్ల జ్వరాలు వస్తున్నాయని, అలాగే నీరు ను కాసుకుని తాగాలని దోమలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సమాధానం తెలిపారు.

## నిద్రలేమి సమస్య అన్ని వ్యాధులకు మూల కారణం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 16 (ప్రజాపాలన ప్రతినిధి,): మెదడు,నరములకు సంబంధించిన వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వైద్యులు డా??అమూల్య తెలిపారు. నరసరావుపేటలోని స్థానిక అమూల్య నర్సింగ్ హోంలో ఆర్.ఎం.పీ,పి.యం.పీలకు మెదడు,నరములకు సంబంధించిన వైద్యం పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా.అమూల్య మాట్లాడుతూ....సమాజంలో ఎక్కువ మందికి నిద్ర లేమి సమస్యల వలన మెదడు,నరములకు సంబంధించిన వ్యాధులు అధికంగా వస్తున్నాయని తెలిపారు. ఫిట్స్ రావడం,కాళ్ళు,చేతులు తిమ్మిర్లు రావడం,కళ్ళు తిరగడం,తరచూ తలనొప్పిగా ఉండటం,వెన్ను పూసకు సంబంధించిన వ్యాధుల లక్షణాలు,నివారణ తదితర అంశాల పై డాక్టర్ అమూల్య ఆర్.ఎం.పీ,పి.ఎం.పీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఆర్.ఎం.పి,పి.ఎం.పి పాల్గొన్నారు.

## జగనాసుర పాలన అంతానికి గ్రామాల నుంచి పునాదులు వేయాలి



పల్నాడు జిల్లా నరసరావుపేట మార్చి 16 (ప్రజాపాలన ప్రతినిధి,): రొంపిచర్ల మండలం వడ్లమూడివారిపాలెం గ్రామంలో నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పర్యటించారు. అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ కార్యకర్తలను పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో డా??చదలవాడ మాట్లాడుతూ....పార్టీ కార్యక్రమాలను, ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ల్యాండ్, శాండ్,వైన్,మైన్ మాఫియాతో వైసీపీ గుండాల ప్రజాధనాన్ని దోచుకుంటున్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో డబ్బులు పంచి నిత్యవసర వస్తు ధరలు పెంచి పంచిన డబ్బును వడ్డీతో సహా వసూలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిని వైసీపీ గుండాలు హత్యలు చేస్తున్నారని మళ్లీ జగన్ గెలిస్తే రాష్ట్రం బీహార్ లా మారిపోతుందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకువెళ్లి జగనాసుర పాలన అంతానికి గ్రామాల నుంచి పునాదులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గడిపూడి నరసింహారావు,వడ్లమూడి శివరామయ్య,వడ్లమూడి ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

## ప్రతిష్టాత్మకమైన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి న్యాక్ ఏ+ గ్రేడ్ కోల్పోవడం

### యూనివర్సిటీ పాలన అధికారులకు సిగ్గుచేటు: యచంద్ర, ఏబీవీపీ, రాష్ట్ర కార్యదర్శి

తిరుపతి జిల్లా, తిరుపతి, ప్రజాపాలన ప్రతినిధి: దశాబ్దాల నుంచి ప్రపంచంలో ఎంతో ప్రఖ్యాతిగాంచిన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నేడు చేతకాని పరిపాలన విధానాలు వలన నేడు న్యాక్ ఏ+ నుంచి ఏ గ్రేడ్ కు పరిమితం కావడం చాలా బాధాకరంగా ఉందని, అదేవిధంగా ప్రశంసనీయమైన ప్రగతితో ఆరు దశాబ్దాలుగా అనేకమంది మేధావులను, రాజకీయవేతలను, ఇంజనీర్లను దేశానికి అందించినటువంటి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నేడు అధ్యాపకుల కొరత, పరిశోధనల్లో నాణ్యత లేమి, మౌలిక వసతులు కల్పనలో బాధ్యతారహిత కారణంగా విశ్వవిద్యాలయం కాస్త వీధి బడిగా మారిందని, ఎస్వీయూలో 54 విభాగాలో, 88 కోర్సులు ప్రస్తుతం నడుస్తున్నాయని ఈ ప్రకారం చూస్తే యూజీసీ నిబంధనలు ప్రకారం 572 మంది శాశ్వత అధ్యాపకులు అవసరమై ఉండగా, కేవలం 160 మంది మాత్రమే శాశ్వత అధ్యాపకులు ప్రస్తుతం ఉన్నారని. శాశ్వత అధ్యాపకులు సైతం రీసెర్చ్ చేయడానికి సిద్ధంగా లేకపోవడం, నాణ్యమైన బోధన లేని కారణంగా యూనివర్సిటీలో పరిశోధన రంగం నత్తనడకన సాగుతోందని. వర్సిటీలోని వివిధ విభాగాల్లోని ల్యాబ్లో కనీస వసతులు, శుభ్రత సైతం కొరవడిందని. మరి ముఖ్యంగా పరిశోధనలకు దేశంలోని ఇతర ప్రయోగశాలపై ఆధారపడి తమ రీసెర్చ్ డేటాను తెచ్చుకోవాల్సిన పరిస్థితి యస్.వి.యులో దాపురించిందని. యూనివర్సిటీలో శాశ్వత అధ్యాపకులు చేస్తున్న పరిశోధనలకు ఇవ్వవలసిన గ్రాంట్ ను సైతం యూనివర్సిటీ పాలనాధికారులు తప్పుదోవ పట్టిస్తున్న వైఖరి యస్. వి. యులో బహిర్గతమవుతున్నదని. గత వారంలో వచ్చిన న్యాక్ కమిటీ ఇటువంటి అనేక విషయాలను పరిగణలోకి తీసుకొని నేడు యస్. వి యూనివర్సిటీ కేవలం %ూ% గ్రేడ్ తో పరిమితం చేస్తూ నివేదికలో పొందుపరచడం జరిగిందని, రాష్ట్రంలో ఉన్న ప్రతి యూనివర్సిటీలో ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం మాత్రం వీటిపై ఏ దృష్టి చాలించకపోవడం సిగ్గుచేటని, యూనివర్సిటీల అభివృద్ధి కొరకు ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని యూనివర్సిటీల గౌరవాన్ని కాపాడే దిశగా చర్యలు చేపట్టాలని, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ , రాష్ట్ర కార్యదర్శి, యచంద్ర డిమాండ్ చేసారు.

## తెదేపా ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి



భీమవరం, మార్చి 16 (ప్రజాపాలన ప్రతినిధి) :అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని గురువారం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఆదివారం బజారులోని స్వర్గీయ పొట్టి శ్రీరాములు విగ్రహనికి తెదేపా నాయకులు పూలమాలలువేసి ఘననివాళి అర్పించారు. ఈసందర్భంగా డ్వాక్రా అంగన్వాడి రాష్ట్ర ప్రధానకార్యదర్శి మెరగాని నారాయణమ్మ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాన్ని త్యాగంచేసిన పొట్టి శ్రీరాములను మరువకూడదన్నారు. రాష్ట్ర కార్యదర్శి వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర సాధనకోసం ఆమరణదీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా స్మరించుకుంటూ ఆయనకు ఘన నివాళులర్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు ఎద్దు యేసుపాదం మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడై మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనఉద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములని తెలిపారు. జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మైలాబత్తుల ఐజాక్ బాబు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు మార్చి16వ తేదీన ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో జన్మించి ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసి తెలుగువారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచారన్నారు. అనంతరం జిల్లా పార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి తనయుడు తోట జగదీష్ కు పలువురు టిడిపి నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జగదీష్ పుట్టినరోజు సందర్భంగా జిల్లా పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిర్తిపాటి గున్నేశ్వరరావు స్థానిక సాయిబాబాగుడి వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు సయ్యద్ నసీమాబేగం, ఎండి షబీనా, గునుపూడి తిరుపాల్, చల్లబోయిన సుబ్బారావు, గంటా త్రిమూర్తులు, చల్లబోయిన గోవింద్, పంతం వెంకటసతీష్, మద్దుల మూర్తి, మల్లువలస రాము, పాల శ్రీరామదాసు, పడమట సోమేశ్వరరావు, మండవల్లి ఈశ్వర్, గూడూరి సుబ్బారావు దొంగ వెంకటేశ్వరరావు, నేదునూరి గంగాధర్, అంగర వెంకటేశ్వరరావు, శివకవి సాంబమూర్తి, ములుగుర్తి శ్రీనివాస్, మిర్తిపాటి గున్నేశ్వరరావు, లంక లక్ష్మీనారాయణ, ఎలమంచిలి శ్రీనివాస్, చల్లబోయిన జయరాజు, మరపట్ల శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## " నిద్రమత్తులో రివ్యూ అధికారులు"

**రేషన్ షాపులు తనిఖీ చేయడంలో రెవెన్యూ అధికారులు విఫలం**

**సిపిఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్...**



పల్నాడు జిల్లా. నర్సరావుపేట .మార్చి 16 (ప్రజాపాలన ప్రతినిధి,)రేషన్ షాప్ లో తనిఖీ చేయడంలో రెవెన్యూ అధికారులు విఫలమయ్యారని సిబిఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్ తీవ్రంగా విమర్శించారు గురువారం సిపిఐ ఆఫీస్ లో విలేకరుల సమావేశంలో వైదనవెంకట్ మాట్లాడుతూ రేషన్ డీలర్ల షాపులు తనిఖీ చేయడంలో రెవెన్యూ అధికారులు విఫలం అయ్యారు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బియ్యం ఏ ఒక్కచోట రేషన్ డీలర్ల షాపు లో అమలు చేయట్లేదు ప్రభుత్వం...7.. రకాల నిత్యవసరుకులు పంపిణీ చేయమంటే కేవలం కందిపప్పు బియ్యం మాత్రం ఇస్తున్నారు అది రేషన్ డీలర్లకి కుదిరినప్పుడే ఇస్తారు కొంతమంది పేదవాళ్లు ఆ ఉచిత బియ్యం పై ఆధారపడి బ్రతుకుతున్నారు. ఇప్పటికే కొన్ని వార్డులలో బియ్యం పంపిణీ చేయడంలో ఆలస్యం అవుతుంది గతంలో రేషన్ షాపు వద్దుకెళ్ళి ఉచిత బియ్యం తెచ్చుకునే వాళ్ళు ఇప్పుడు రేషన్ డీలర్ కోసం ఎప్పుడు ఇంటి వద్దకి వస్తారు అని ఎదురు చూస్తున్నారు. ఒకవేళ పేదవాళ్లు కూలి పనికి వెళ్తే రేషన్ బియ్యం ఇవ్వరు ఏమో అని ఆరోజు కూలి పని మానుకొని ఉంటారు . ఆరోజు రేషన్ డీలర్ రాడు ఇటు పనికి వెళ్లలేక రేషన్ డీలర్ రాక పేదవాళ్లు ఇబ్బంది పడతా ఉన్నారు. రెవిన్యూ అధికారులు మాత్రం తనిఖీలు మాత్రం చేయరు ఎమ్మార్వో, వీఆర్వో, వీఆర్ఏ ఇంకా సచివాలయం సిబ్బంది ఇంతమంది ఉన్న ఏ ఒక్క ప్రభుత్వ అధికారి రేషన్ డీలర్ వైపు చూడరు ఇప్పటికైనా మేలుకొని అధికారులు రేషన్ డీలర్ల పై తనిఖీలు చేయాలని సిపిఐ గా డిమాండు చేస్తా ఉన్నాం లేనిపక్షంలో ప్రత్యక్షంగా ప్రజలందరినీ కూడగట్టుకొని ప్రభుత్వ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం

## తిరుమల ఇంజనీరింగ్ కళాశాల ఫేర్వెల్ పార్టీకి ముఖ్య అతిథిగా పాల్గొన్న డా.చదలవాడ అరవింద బాబు



పల్నాడు జిల్లా .నరసరావుపేట .మార్చి 16 (ప్రజాపాలన ప్రతినిధి,):నరసరావుపేటలో తిరుమల ఇంజనీరింగ్ కళాశాల ఫేర్వెల్ పార్టీకి నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్ - ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థుల కోరిక మేరకు తిరుమల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో కలిసి టీడీపీ చంద్రన్న పాటకి స్టెప్పులు వేసి విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. అనంతరం డా.చదలవాడ మాట్లాడుతూ....నేటి విద్యార్థులే రేపటి పౌరులని విద్యార్థులందరూ మంచి నడవడికలతో మంచి చెడులను తెలుసుకొని సమాజాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ఐటి విప్లవం తీసుకొస్తే కమిషన్ల కక్కుర్తితో కంపెనీలను తరిమి వేసి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో కంపెనీలను లూటీ చేశారని విమర్శించారు. లక్షల మంది రైతు బిడ్డలను ఐటీ నిపుణులను చేసిన చంద్రబాబు పాలన కావాలో రైతు బిడ్డలను నిరుద్యోగులుగా మార్చిన జగన్మోహన్ రెడ్డి పాలన కావాలో ఆలోచించుకోవాలని డా.చదలవాడ విద్యార్థులను కోరారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన చంద్రబాబు పాలన కావాలో రాష్ట్రా అభివృద్ధిని ఎనిక్కి నెట్టి వేసిన జగన్ రెడ్డి పాలన కావాలో ఆలోచించుకొని నిర్ణయించుకోవాలని విద్యార్థులకు డా.చదలవాడ హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమరజీవి త్యాగం భావితరాలకు ఆదర్శం

### పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం భావి తరాలకు ఆదర్శమని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను సత్యనారాయణపురంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు దేశంలో బాటలు వేసిన పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులని మల్లాది విష్ణు అన్నారు. తెలుగువారికి ఒక ప్రత్యేక రాష్ట్రాన్ని, తద్వారా తెలుగు జాతికి ఒక గుర్తింపును, గౌరవాన్ని సముపార్జించారని కీర్తించారు. సుమారు 58 రోజులపాటు నిరాహార దీక్ష చేసి మొక్కవోని పోరాటపటిమతో, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారని చెప్పారు. అనుకున్నది సాధించాలనే పట్టుదల, కార్యదీక్ష, నిబద్ధత, క్రమశిక్షణలో పొట్టి శ్రీరాములుదే అగ్రస్థానమని పేర్కొన్నారు. గాంధీ మహాత్ముడి పిలుపుతో ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని జైలు జీవితాన్ని కూడా అనుభవించారని చెప్పారు. తెలుగుజాతి ఉన్నంత వరకు ఆ మహనీయుని త్యాగాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పొట్టి శ్రీరాములు ఆశయాల సాధనే లక్ష్యంగా ఈ ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తోందని.. ఆ మహనీయుని స్ఫూర్తితో మంచి సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విగ్రహ కమిటీ సభ్యులు కొల్లూరు రామకృష్ణ, ముచ్చర్ల శ్రీనివాస్, సభ్యులు మైలవరపు రామకృష్ణ, దేవకి శివ, బొగ్గరపు సత్యనారాయణ, దోనెపూడి శ్రీనివాస్, శనగవరపు శ్రీనివాస్, నాళం బంగారి, భాగ్యారావు, ముక్తేశ్వరరావు, అంజి బాలాజీ, మద్దు వెంకటేశ్వర్లు, గోపాలకృష్ణ, మల్లికార్జున రావు, ఛామర్తి మూర్తి, పార్టీ నాయకులు, ఆర్య వైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రామాలయం పునర్నిర్మాణానికి కృషిచేసిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట మార్చి 16 ప్రజాపాలన ప్రతినిధి స్థానిక చెరువు బజార్ నందు చిన్న రామాలయం పునర్నిర్మా ణానికి రాష్ట్ర ప్రభుత్వవిప్,శాసనసభ్యులు సామినేని ఉదయభాను కృషితో తిరుమల తిరుపతి దేవస్థానం మరియు ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ నిధుల నుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరి గిందని వైసిపి నాయకులుతెలిపారు,అదేవిధంగా సా మినేని ఉదయభాను తమ వంతు విరాళంగా ఈ దేవాలయం నందు స్వామి వారి ప్రతిష్ట మహోత్సవా నికి రెండు లక్షల రూపాయలు అందించడం జరిగిం దని. వారి వియ్యంకులైన చిట్యాల గ్రామ నాయకులు మారెళ్ళ పుల్లారెడ్డి ఈ ప్రతిష్ట మహోత్సవనికి వచ్చే భక్తులకు సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమం ఏ ర్పాటు చేయడం జరిగిందని తెలిపారునేడు రాష్ట్రం లో అన్ని దేవాలయాలను అభివృద్ధి చేసేందుకు ము ఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసు కుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూ నిటీ హెల్త్ అభివృద్ధి కమిటీ సభ్యులు కటారి హరిబా బు,పిఏ ప్రసాద్,బాలకోటి, సీతారాములు,ఆలయ క మిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించిన పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి.





పల్నాడు జిల్లా .నరసరావుపేట .మార్చి 16 (ప్రజాపాలన ప్రతినిధి,): అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 122వ జయంతిని పురస్కరించుకొని నరసారావు పేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని బిఆర్ అంబేద్కర్ స్పందన హాల్లో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయక%శీ%, డిపిఓ భాస్కర్ రెడ్డి, పిడి డిఆర్డిఏ బాలు నాయక్, జిల్లా హార్టికల్చర్ అధికారి బెన్నీ, ద్వామా పిడి జోసఫ్ కుమార్ మరియు కలెక్టరేట్ ఏవో అనిల్ కుమార్, విధిశేఖర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# టాప్ లో ట్రెండ్ అవుతోన్న "దసరా" ట్రైలర్




నాని హీరోగా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం లో తెరకెక్కిన రా అండ్ విలేజ్ యాక్షన్ డ్రామా దసరా. ఈ చిత్రం మార్చ్ 30, 2023 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ చిత్రం నుండి విడుదల అయిన ప్రచార చిత్రాలకి, పాటలకు ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి సూపర్ రెస్పాన్స్ వస్తోంది. యూ ట్యూబ్ లో దసరా ట్రైలర్ మరియు పాటలకు సెన్సేషన్ రెస్పాన్స్ వస్తోంది. ఈ చిత్రం ట్రైలర్ యూ ట్యూబ్ లో టాప్ లో ట్రెండ్ అవుతోంది. ఈ ట్రైలర్ ను తెలుగు లో మాత్రమే కాకుండా, హిందీ, కన్నడ, తమిళ, మలయాళ భాషల్లో మేకర్స్ రిలీజ్ చేయడం జరిగింది. భారీ వ్యూస్ తో ట్రైలర్ టాప్ లో ట్రెండ్ అవుతోంది. ఇక చంకీల అంగీలేసి పాట సైతం విశేషం గా ఆకట్టుకుంటుంది. ఈ పాట యూ ట్యూబ్ మ్యూజిక్ లో టాప్ ప్లేస్ లో ట్రెండ్ అవుతోంది. సంతోష్ నారాయణన్ సంగీతం అందించిన ఈ చిత్రం లో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తుంది. ఈ చిత్రం పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# విలన్ గా సైఫ్ అలీఖాన్ మెప్పిస్తాడా?



బాలీవుడ్ లో స్టార్ హీరోగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న నటుడు సైఫ్ ఆలీఖాన్. ఏకంగా మూడు దశాబ్దాల పాటు సక్సెస్ ఫుల్ హీరోగా కెరియర్ కొనసాగించిన సైఫ్ అలీ ఖాన్ ప్రస్తుతం అన్ని రకాల పాత్రలు చేయడానికి రెడీ అయ్యారు. ఇప్పటికే బాలీవుడ్ ఇతర హీరోల చిత్రాలలో కూడా డిఫరెంట్ రోల్స్ చేస్తూ రాణిస్తున్నారు. ఇక ఆదిపురుష్ మూవీతో లంకేష్ రావణ్ పాత్రలో పవర్ ఫుల్ విలన్ గా కనిపించబోతున్నాడు. ఇప్పటికే ఈ టీజర్ రిలీజ్ అయ్యింది. అయితే అందులో సైఫ్ ఆలీఖాన్ భయపెట్టే విధంగా ఉన్నా కూడా విజువల్ ఎఫెక్ట్స్ వర్క్ నాసిరకంగా ఉండటంతో ప్రేక్షకులకి ఆశించిన స్థాయిలో రీచ్ కాలేదు. ఇదిలా ఉంటే ఇప్పుడు స్ట్రైట్ తెలుగు సినిమాలో సైఫ్ అలీ ఖాన్ విలన్ గా నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడనే టాక్ వినిపిస్తుంది. ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో పవర్ ఫుల్ విలన్ రోల్ కోసం సైఫ్ అలీఖాన్ ని ఎంపిక చేసినట్లు టాక్ అయితే వినిపిస్తుంది. ఇప్పటి వరకు అధికారికంగా మాత్రం కన్ఫర్మ్ కాలేదు. ఇదిలా ఉంటే టాలీవుడ్ ఇప్పటి వరకు బాలీవుడ్ స్టార్స్ ఎవరూ కూడా విలన్స్ గా ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. ఇర్ఫాన్ ఖాన్ విలన్ గా సైనికుడు సినిమాలో నటించారు. అయితే ఆ సినిమాలో ఇర్ఫాన్ ఖాన్ పాత్ర చాలా కామెడీగా దర్శకుడు మార్చేశారు. వివేక్ ఒబరాయ్ వినయ విధేయ రామ సినిమాలో పవర్ ఫుల్ విలన్ గా నటించిన కూడా ఓవర్ ఎలివేషన్ కారణంగా ప్రేక్షకులకి కనెక్ట్ కాలేదు. ఇక జాకీష్రాఫ్ విలన్ గా పంజా శక్తి సినిమాలలో నటించారు. అయితే నటుడిగా మెప్పించిన విలన్ గా మాత్రం సక్సెస్ అందుకోలేక పోయారు. అలాగే నవాజుద్దీన్ కూడా రజినీకాంత్ హీరోగా తెరకెక్కిన తెరకెక్కిన పేట సినిమాలో విలన్ గా నటించారు. ఆయన నటనతో మెప్పించారు. కాని సినిమా సక్సెస్ కాలేదు. ప్రస్తుతం ఒరిజినల్ గ్యాంగ్ స్టార్ సినిమాలో నవాజుద్దీన్ సిద్ధిఖీ నటిస్తున్నారు. ఇలా బాలీవుడ్ స్టార్స్ ట్రాక్ రికార్డ్ చూస్తే టాలీవుడ్ లో విలన్స్ గా మాత్రం ప్రేక్షకులకి రీచ్ కాలేదు. మరి ఎన్టీఆర్ 30తో ఎంత వరకు ప్రేక్షకులకి సైఫ్ ఆలీఖాన్ కనెక్ట్ అవుతారు అనేది చూడాలి.

# అక్కడ "కబ్జ" షోస్ క్యాన్సిల్.?




ప్రస్తుతం పాన్ ఇండియా సినిమా దగ్గర రిలీజ్ కి సిద్ధంగా ఉన్న భారీ సినిమాల్లో కన్నడ ఇండస్ట్రీ నుంచి రాబోతున్న మోస్ట్ అవైటెడ్ మరో పాన్ ఇండియా సినిమా "కబ్జ" కూడా ఒకటి. మరి దర్శకుడు ఆర్ చంద్రు తెరకెక్కించిన ఈ చిత్రంలో ఉపేంద్ర హీరోగా కిచ్చా సుదీప్ ఓ కీలక పాత్రలో నటించారు. మరి తెలుగులో కూడా డీసెంట్ అంచనాలు ఉన్న ఈ చిత్రం అయితే రేపు మార్చ్ 17న గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. అయితే ఈ సినిమాకి ఇప్పుడు రిలీజ్ చిక్కులు నెలకొన్నట్టుగా తెలుస్తుంది. ఇండియా లో అయితే అన్ని భాషల్లో పర్వాలేదు కానీ ఓవర్సీస్ మార్కెట్ లో మాత్రం కబ్జ షో లు ఆగిపోనున్నట్టుగా తెలుస్తుంది. ఇంకా అక్కడికి కంటెంట్ డెలివరీ కాకపోవడం మూలాన అయితే ప్రీమియర్ షో లు పడే ఛాన్స్ లేనట్టుగా తెలుస్తుంది. దీనితో అక్కడ కూడా శుక్రవారం నుంచే సినిమా పడనుంది అని టాక్.

# ఇటలీలో ఫైట్స్ చేస్తున్న ప్రభాస్



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో సలార్ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం జరుగుతుంది. కేజీఎఫ్ సిరీస్ తర్వాత ప్రశాంత్ నీల్ నుంచి వస్తున్న ప్రాజెక్ట్ కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. కచ్చితంగా వెయ్యి కోట్ల కలెక్షన్స్ ని సలార్ మూవీ అందుకుంటుంది అని అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉంటే కేజీఎఫ్ సిరీస్ కంటే హై వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్ ఈ మూవీ లో ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఇందులో పృధ్వీరాజ్ సుకుమారన్ జగపతి బాబు విలన్స్ గా నటిస్తున్నారు. ఇదిలా ఉంటే-ఈ సినిమాకి సంబంధించి తాజా అప్డేట్ తెరపైకి వచ్చింది. ఈ మూవీ నెక్స్ట్ షెడ్యూల్ త్వరలో ఇటలీలో జరుగుతుందని తెలుస్తుంది. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ 85 శాతం కంప్లీట్ అయ్యిందంట. ఇటలీలో ఇంటరెస్టింగ్ యాక్షన్ సీక్వెన్స్ తెరకెక్కిస్తున్నారని తెలుస్తుంది. ఇక దీని తర్వాత మరల హైదరాబాద్ లో షూటింగ్ ఉంటుందని టాక్. ఇదిలా ఉంటే కొద్ది రోజుల క్రితం ఈ సినిమాలో రాఖీభాయ్ పాత్ర ఉండబోతుంది అనే ప్రచారం తెరపైకి వచ్చింది. ఇంగ్లాండ్ లో రాఖీభాయ్ పాత్ర సలార్ లో ప్రభాస్ ని కలుస్తుంది అని టాక్ వినిపించింది. అయితే అందులో ఎలాంటి వాస్తవం లేదని చిత్ర యూనిట్ కన్ఫర్మ్ చేసినట్లు బోగట్టా. అయితే ప్రస్తుతం మూవీ షూటింగ్ మాత్రం ఇటలీలో జరుగుతుంది అనేది వాస్తవం అని తెలుస్తుంది. షూటింగ్ కూడా మెజారిటీ కంప్లీట్ కావడంతో ముందే ప్రకటించిన రిలీజ్ డేట్ సెప్టెంబర్ 28 విషయంలో ఎలాంటి మార్పు ఉండదని సమాచారం. షూటింగ్ కంప్లీట్ అవగానే విజువల్ ఎఫెక్ట్స్ వర్క్ మీద ప్రశాంత్ నీల్ దృష్టి పెట్టబోతున్నట్లు టాక్. ఇదిలా ఉంటే ఇక ఈ మూవీ షూటింగ్ కంప్లీట్ అయిన తర్వాత ప్రభాస్ ప్రాజెక్ట్ కె మూవీ షూటింగ్ లో జాయిన్ అయ్యే అవకాశం ఉంది. దీంతో పాటు మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న రాజా డీలాక్స్ మూవీ షూటింగ్ కూడా ఉంటుందని టాక్ వినిపిస్తుంది.

# నిధి అగర్వాల్ చేతిలో ఏకంగా మూడు సినిమాలు



టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ ఇమేజ్ దిశగా అడుగులు వేస్తున్న అందాల భామ నిధి అగర్వాల్. ఈ అమ్మడు ప్రస్తుతం పవన్ కళ్యాణ్ కి జోడీగా హరిహర వీరమల్లు సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా చివరి దశకి వచ్చేసింది. ఇప్పుడు మారుతి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న రాజా డీలాక్స్ మూవీలో కూడా నిధి అగర్వాల్ నటిస్తుంది. ఇదిలా ఉంటే మిస్టర్ మజ్ను మూవీ తర్వాత చాలా లాంగ్ గ్యాప్ తీసుకున్న నిధి అగర్వాల్ కొంతకాలం సోషల్ మీడియాకి కూడా దూరంగా ఉంది. ఇక హరిహర వీరమల్లు సినిమాలో అనూహ్యంగా ఛాన్స్ సొంతం చేసుకుంది. పవన్ కళ్యాణ్ కి జోడీగా ఏకంగా పాన్ ఇండియా సినిమాలో నటించే ఛాన్స్ రావడంతో మెజారిటీ డేట్స్ ని ఆ సినిమాకి ఇచ్చింది. ఇక ఈ మూవీ చివరి దశకి వచ్చే సరికి పాన్ ఇండియా స్టార్ పభాస్ కి జోడీగా నటించే ఛాన్స్ ని పట్టేసింది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం జరుగుతుంది. ఇదిలా ఉంటే ప్రస్తుతం నిధి అగర్వాల్ గురించి టాలీవుడ్ సర్కిల్ లో మరో హాట్ టాపిక్ వినిపిస్తుంది. ఈ బ్యూటీ మరో ముగ్గురు స్టార్ హీరోల సినిమాల కోసం సిద్ధం అవుతుందని టాక్. ప్రస్తుతం ఆ సినిమాలకి సంబందించిన నిధి అగర్వాల్ ని ఫైనల్ చేసే పనిలో ఉన్నారని టాక్. త్వరలో ఆ సినిమాలకి సంబందించిన ప్రకటనలు వచ్చే అవకాశం ఉందనే మాట వినిపిస్తుంది. ఈ నేపధ్యంలోనే ఈ మధ్య నిధి అగర్వాల్ మరల సోషల్ మీడియాలో యాక్టివ్ గా మారింది. రెగ్యులర్ గా హాట్ ఫోటోలు షేర్ చేస్తూ హీట్ పెంచుతుంది. మొత్తానికి నిధి అగర్వాల్ కెరియర్ లో ఇప్పటి వరకు తెలుగులో మూడు సినిమాలే చేసిన కూడా ఇప్పుడు ఏకంగా స్టార్ హీరోల సరసన జోడీ కట్టే అవకాశం రావడం నిజంగా విశేషం అని చెప్పాలి. ఈ సినిమాలు సక్సెస్ అయితే మాత్రం నిధి అగర్వాల్ పాన్ ఇండియా స్టార్ గా మారిపోవడం పక్కా అనే మాట వినిపిస్తుంది.

# బ్లాక్ బస్టర్ మూవీ సీక్వెల్ షూట్ కంప్లీట్ చేసిన బాలీవుడ్ స్టార్ నటి



సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా నయనతార హీరోయిన్ గా పి వాసు దర్శకత్వంలో 2005 లో తెరకెక్కిన హర్రర్ తో కూడిన కామెడీ యాక్షన్ మూవీ చంద్రముఖి. ఇక రిలీజ్ అనంతరం తెలుగు, తమిళ భాషల్లో చంద్రముఖి ఎంతో పెద్ద ప్రభంజనాన్ని సృష్టించింది. అయితే ఎన్నో ఏళ్ళ తరువాత ప్రస్తుతం ఈ మూవీకి సీక్వెల్ గా చంద్రముఖి 2 ని మరింత ఆకట్టుకునేలా హర్రర్ కామెడీ ఎంటర్టైనర్ గా తెరకెక్కిస్తున్నారు దర్శకుడు పి వాసు. నటుడు, డ్యాన్సర్, డైరెక్టర్ అయిన రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ అందాల నటి కంగనా రనావత్ హీరోయిన్ గా నటిస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్ సంస్థ పై ఎంతో భారీ వ్యయంతో నిర్మితం అవుతున్న ఈ మూవీలో రాధికా శరత్ కుమార్, మహిమా నంబియార్, వడివేలు, లక్ష్మి మీనన్ తదితరులు కీలక పాత్రలు చేస్తున్నారు. అయితే మ్యాటర్ ఏమిటంటే, ఈ మూవీలో నేటితో తన పార్ట్ షూటింగ్ మొత్తం పూర్తి అయిందని, నటుడు రాఘవ లారెన్స్ తో కిలిసి సెట్స్ లో దిగిన ఒక పోస్ట్ ని తన ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేసారు కంగనా. కాగా ఇంత మంచి టీమ్ తో షూట్ చేయడం ఎంతో ఆనందంగా ఉందని, ముఖ్యంగా రాఘవ లారెన్స్ ఎంతో మంచి మనసున్న వ్యక్తి అని అన్నారు. రేపటి నుండి ఈ టీమ్ ని మిస్ అవుతానని, తప్పకుండా మూవీ మంచి విజయం అందుకోవాలని కోరుతూ ఆమె పెట్టిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా ఈ మూవీకి సంబందించిన అప్ డేట్స్ త్వరలో వరుసగా ఒక్కొక్కటిగా రానున్నాయి.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com